ప్రజాశక్తి

గురువారం 12 జూన్ 2025 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ప్రభుత్వం ఒడుదుడుకుల ప్రయాణం

కూటమి పాలనకు ఏడాది - సూపర్ సిక్స్ అంతంత మాత్రమే..

రాష్ట్ర ప్రభుత్వం ఒడుదుడుకుల ప్రయాణం చేస్తుంది. 2024 జూన్12న టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసింది. సూపర్ సిక్స్ పథకాల అమలతోపాటు రాష్ట్రంలో సుపరిపాలన తీసుకొస్తామని ప్రకటించారు. ఇందులో కొన్ని హామీలు పూర్తి చేశారు. అనేక హామీలు కాగితాలకే పరిమితం అయ్యాయి. ఏడాది పాలన ఎలా ఉంది. ప్రజలు ఏం అంటున్నారనే విషయంపై సర్వత్ర చర్చసాగుతోంది. ప్రభుత్వ తీరుపట్ల కొంత మోదం, బేదం అన్నట్లు ఉంది.

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

ఎన్. చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటితో ఏడాది ముగిసింది. 2024 ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరుతో హామీలు ఇచ్చింది. అందులో 1. యువతకు ఉద్యోగ,ఉపాధి, నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి, 2. స్కూల్‌కి వెళ్లే ప్రతి విద్యార్థికీ ఏడాదికి రూ.15 వేలు, 3. ప్రతి రైతుకూ అన్నదాత సుఖీభవ ద్వార రూ.20 వేలు ఆర్థిక సాయం. 4. ప్రతి ఇంటికీ ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు, 5 . ప్రతి మహిళకూ నెలకు రూ.1500, 6. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీలిచ్చారు. ఇందులో ఒక్క పథకం మాత్రమే హామీలు చేశారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు నత్తనడక సాగుతోంది. నిరుద్యోగయువతకు ఉపాధి, కల్పిస్తామని ప్రకటించినా ఒక్కరికీ ఉద్యోగ , ఉపాధి అమలు కాలేదు. జిల్లాలో నిరుద్యోగులు ఎంతమంది ఉన్నారనే సమాచారం ప్రభుత్వాల వద్ద లేదు. నిరుద్యోగలు ఏడాది నుంచి నిరుద్యోగ భృతికి ఏదురుచూస్తున్నారు. స్కూల్‌కి వెళ్లే ప్రతి విద్యార్థికీ రూ.15 వేలు అమలు జరగలేదు. ఈ నెలలో ఇస్తామని ప్రకటించారు. అయినప్పటికీ ఇప్పటికీ విధి విధానాలు రూపకల్పన చేయలేదని తెలుస్తోంది. ప్రతి విద్యార్థికీ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఎవరికి, ఎలా ఇస్తారనే విషయమై క్లారిటీ లేదు. ప్రతి ఇంటికీ ఏడాదికి మూడు గ్యాస్ కనెక్షన్లు మాత్రం అమలుచేస్తున్నారు. నగదు మళ్లీ , అకౌంట్‌లో పడతాయని చెబుతున్నా సక్రమంగా అమలు జరగలేదు. నేరుగా ప్రతి ఒక్కరికీ వద్ద నగదు తీసుకుంటున్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయాధికారులు సర్వే చేస్తున్నారు. ఈ నెలలో విడుదల చేస్తామని చెబుతున్నారు. ఇదే జరిగితే 3.57 లక్షల మంది రైతులకు మేలు జరుగుతుంది. ప్రతి మహిళకూ నెలకి రూ. 1500 ఇస్తామని చెప్పిన హామీ బుట్టదాఖలైంది. ఉచిత బస్సు ఏడాది గడుస్తున్నా అమలు చేయలేదు. ఇచ్చిన హామీల్లో సగం కూడా పూర్తి చేయలేదు.

ప్రజా ప్రతినిధుల స్పీడు...!

ప్రజా ప్రతినిధుల కాస్త స్పీడ్‌గా కనిపిస్తున్నారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే కాస్త మెరుగ్గా కనిపిస్తున్నారు. ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ ప్రజలకు ఎంతో

▶ 2లో

నేటి నుంచి బడులు ప్రారంభం..!

-అరకొర సదుపాయాలు

-తల్లికి వందనం పై క్లారిటీ లేదు

-ద్యార్థులకు కిట్స్ రాలేదు

నేటి నుంచి పాఠశాలు ప్రారంభం కానున్నాయి. వేసవి సెలవుల తరువాత పాఠశాలలు ప్రారంభం కానున్నా ప్రభుత్వం అన్ని సిద్ధం చేయలేదు. నాడు- నేడు పనులు పూర్తి కాలేదు. అనేక పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదులు అసంతృప్తిగానే ఉన్నాయి. తల్లికి వందనం పేరుతో ప్రతి విద్యార్థికీ ఏడాదికి రూ.15 వేలు విధివిధానాలు ప్రకటించలేదు. విద్యార్థులకు ఇవ్వాల్సిన కిట్స్ పూర్తి స్థాయిలో అందలేదు. మరో వైపు ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేయలేదు

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

ప్రభుత్వం నేటి నుంచి పాఠశాలను ప్రారంభించింది. జిల్లా వ్యాపితంగా 2500 ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు అంతంత మాత్రంగానే ఉన్నాయి. గత ప్రభుత్వం నాడు-నేడు పేరుతో పాఠశాలల్లో మౌలిక సదుపాయలకు పెద్ద పీట వేసింది. అనేక పనులు నిలిచిపోయాయి. ప్రభుత్వం వచ్చాక చేపట్టిన పనులు పూర్తి కాలేదు. అనేక పాఠశాలల్లో తాగునీరు. మరుగుదొడ్లు అసంపూర్తిగానే కనిపిస్తున్నాయి. పాఠశాలలు ప్రారంభం అవుతున్నా ఉపాద్యాయులు బదిలీలు పూర్తి కాలేదు. వెబ్ కౌన్సిలింగ్, మ్యాన్యువల్ కౌన్సెలింగ్ అంటూ ప్రభుత్వం చెప్పినా సమస్యలు వచ్చాయి. స్కూల్ అసిస్టెంట్, ప్రధానోపాధ్యాయుల బదిలీలు పూర్తి చేశారు. ఎస్‌జిటి ప్రారంభం కాగ,. మరో ఐదు రోజులకు పూర్తి అవుతాయని తెలుస్తోంది. మరో వైపు ఉపాధ్యాయ సంఘాలు నిరసన తెలిపాయి. రోజుకు కేవలం 350 బదిలీలు మాత్రమే జరుగుతు న్నాయి. దీంతో ఆలస్యం అవుతాయని తెలుస్తోంది. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు అంతంత మాత్రంగానే కనిపి స్తున్నాయి. తల్లికి వందంపై తల్లిదండ్రుల్లో ఇంకా అనేక అనుమనాలున్నాయి.

▶ 2లో

KRISHNA CHAITANYA EDUCATIONAL INSTITUTIONS

NELLORE

Dr. R.V. Krishna Reddy Garu
Founder and Chairman
Krishna Chaitanya Educational Institutions
E.C. Member - V.S University, Nellore

Sri P. Chandrasekhar Reddy Garu
MLC - East Rayalaseema Teachers Constituency

Inter : 9247033334, 9248748102, 16, Degree : 9248748144, 117, 131, PG : 9247033339

27 + YEARS OF LEGACY 16 CAMPUSES 12000 + ACTIVE LEARNERS 800+ DEDICATED TEAM & STAFF MEMBERS

Inter Courses :

MPC : ELITE (AC), SUPER 30, MERIT, STAR, SPARK.
BIPC : DOCTOR (AC), MEDICON. II ARTS : MEC, CEC.
AAKASH : Engineering (AC), Medical (AC).

Degree Courses

1. IMCA : Integrated master of Computer Applications (BCA+MCA) Dual Degree (AC Class Rooms)
2. Adv B.C.A. (D.S) - Data Science
3. B.C.A. (AI) - Artificial Intiligence and Data Science
4. B.C.A. - Bachelor of Computer Administation
5. B.B.A. - Bachelor of Business Administation (Business Analytics)
6. B.Sc (Maths) - Maths - Computers / Maths - Statistics / Maths - Physics / Maths - Chemistry
7. B.Sc (Computers) - Computers - Accounts / Computers - Maths Computers - Statistics / Computers - Physics
8. B.Sc (Life Science) - Chemistry - Bio Technology / Food Tech - Comp
9. B.Com (Computers) - Computers - Application

P.G : PROFESSIONAL COURSES

- M.C.A
- M.B.A.

P.G : TRADITIONAL COURSES

- M.Sc. (MATHEMATICS)
- M.Sc. (ORGANIC CHEMISTRY)
- M.Sc. (COMPUTER SCIENCE)
- M.Com. (Commerce)

TRAINITNG COURSES

- B.Ed.
- D.Ed.

ఎస్ఐకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా సోమవారం బాధ్యతలు తీసుకున్న పులి శివ నాగరాజును బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తెలిపారు. ఎస్ఐని కలిసినవారిలో కందుకూరు నియోజకవర్గం ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు గోచిపాతల ప్రసాదు , కార్యదర్శులు కసుకుర్తి నవరత్నం , దువ్వూరి రమేష్ చంద్ర , కట్టా శ్రీనివాసులు ఉన్నారు.

తహశీల్దార్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : వలేటివారిపాలెం తహశీల్దార్‌గా నయీమ్ అహ్మద్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా ఆయన ఇక్కడికి వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న తహశీల్దార్ సేలం శ్రీనివాసరావు ప్రకాశం జిల్లా, కొండపి తహశీల్దార్‌గా బదిలీపై వెళ్లారు నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్‌కు ఆర్ ఐ ప్రసాదు సర్వేర్ గోపిరెడ్డి తహశీల్దార్ శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

మాలకొండ దేవస్థానం డిప్యూటీ కమిషనర్‌గా చంద్రశేఖర్

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలంలోని శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసిం హస్వామి దేవస్థానం డిప్యూటీ కమిషనర్‌గా ఎస్ చంద్రశేఖర్ బాధ్యతలు చేపట్టారు ఈయన అన్నవరం దేవస్థానంలో డిప్యూటీ ఎగ్జి క్యూటివ్ ఆఫీసర్‌గా పని చేస్తూ ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా ఇక్కడికి వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్నన్న సాగర్ బాబు కాణి పాకం వెళ్లారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న చంద్రశేఖర్

పారిశుధ్య పనులు చేపట్టరూ..

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : గుడ్లూరు మండలంలోని పొట్లూరు గిరిజన కాలనీలో ఉన్న ఎంపిపి స్కూల్ ఎదుట పరిసరాల పరిశుభ్రత లోపించింది. ఆ ప్రాంతంలో దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో కాలనీ వాసులు నిరంతరం దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యం బారిన పడు తున్నామని వాపో తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పారి శుధ్య పనులు చేపట్టాలని, పాఠశాల చుట్టూ ఉన్న జంగిల్ ను తొలగించాలని కోరుతున్నారు. ఇంకుడు గుంతల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

13న ఆటో యూనియన్ మహాసభ

ప్రజాశక్తి-గుడ్లూరు : సిఐటియు ఆధ్వర్యంలో గుడ్లూరు మండలం, ఎర్ర ప్రగడ ఆటో యూనియన్ రెండో మహాసభలు ఈనెల 13న గుడ్లూరులోని ఉన్నత పాఠశాల ఆవరణంలో జరుగుతాయని సిఐటియు నాయకులు జి వెంకటేశ్వర్లు కె వెంకయ్య బుధవారం తెలిపారు. ముఖ్య అతిథిగా నెల్లూరు జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు ఎం రాజా హాజరవుతారని మండల ఆటో యూనియన్ కార్యదర్శి టి ఓంకార్ తెలిపారు.

విద్యుత్ వినియోగదారులకు సూచనలు

ప్రజాశక్తి-కందుకూరు : అదనపులోడు వాడుకున్న గహ వినియోగదారులకు విద్యుత్ శాఖ వారు 50శాతం రాయితీతో అదనపులోడు క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించారని కందుకూరు అసిస్టెంట్ ఇంజనీర్ టివి నరసిహం తెలిపారు. గతంలో ఒక కిలోవాటుకు రూ 2200 చెల్లించాల్సి ఉందని, ప్రస్తుతం ఇప్పుడు రూ 1200 మాత్రమే చెల్లించవచ్చాన్నారు. ఈ అవకాశం ఈనెల 30 వరకు ఉందని తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జిజిహెచ్‌లో సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలందించాలి

సిపిఎం రూరల్ కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో జిజిహెచ్ ఎదుట ధర్నా చేపట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు , సిపిఎంరూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ మాట్లాడారు. జిజిహెచ్‌లో డయాగ్నోస్టిక్ సేవలు మెరుగుప రచాలన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వైద్య సేవల కోసం అనేక మంది ప్రభుత్వ వైద్యశాలకు వస్తుంటారన్నారు. అత్యవసర సమయాల్లో సరైన వైద్య సేవలు అందక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.

ధర్నా చేస్తున్న నాయకులు

జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అంగీకరించిన సమయంలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలతో పాటు, న్యూరో, ఆంకాలజీ, యూరాలజీ, కిడ్నీ వంటి వ్యాధులకు మెరుగైన సేవలందుతాయని భావించారన్నారు. ఆ పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో 750 పడకల నుండి 900 పడకలకు పెంచిన తగినంత మంది స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్టులు సంఖ్య పెంచక పోవడం వలన రోగులకు సరైన వైద్యం అందడం లేదన్నారు. ఈ నేపథ్యంలో వైద్యసేవలను మెరు గుపరచాలన్నారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన వైద్యశాల సూపరింటెంట్ డాక్టర్ సిద్ధనా యక్‌కి వినతి పత్రం అందజేశారు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కే. పెంచల నరసయ్య, ఎండి అబ్దుల్ అజీజ్, నాయకులు ఎస్ కే నజీర్, కే. సురేష్, సుధాకర్, ఎస్కే ఖలీల్, ఎస్కే షాహినా బేగం, ఎస్ కే శంషాద్ .రఫీ, ఓ సుధీర్, సంపత్ కుమార్, పి శ్రీనివాసులు . శరత్ బాబు. నరసింహారెడ్డి .అరిగెల రామమ్మ, చైతన్య, రాజా జై ప్రకాష్ . ఎస్కే ఓబుల్ రెడ్డి. పెంచలయ్య ఉన్నారు.

ప్రభుత్వం ఒడుదుడుకుల ప్రయాణం

(మొదటి పేజీ తరువాయి)

ఉపయోగంగా ఉంది. దీనినికొందరు ప్రజాప్రతినిధుల తప్పుదోవ పట్టిస్తున్నారనే విమర్శలున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వానికి మంచిపేరు వచ్చింది. నెల్లూరు నగరంలో మంత్రి నారాయణ అభివృద్ధిపనులు పరుగులు పెట్టిస్తున్నారు. సిఎస్ఆర్ ఫండ్స్ తీసుకొచ్చి నగరంలోని పార్కులు , రోడ్డు అభివృద్ధి చేస్తున్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి ప్రభుత్వ నిధులతోపాటు, సొంత నిధులతో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇది ప్రజల్లో టిడిపి ప్రభుత్వం పట్ల సానుకూలత పెంచుతుందనే చెప్పాలి. నెల్లూరు రూరల్ ఎంఎల్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నిధుల సమస్య వెంటాడుతోన్న తమ నియోజకవర్గ పరిధిలో భారీగా ఖర్చు చేస్తున్నారు. కేవలం 60 రోజుల్లో 363 పనులు పూర్తి చేసి, రికార్డు సృష్టించారు. కావలి ఎంఎల్ఎ సైతం స్పీడ్‌పెంచారు. గత ప్రభుత్వం వలే కొందరు ప్రజా ప్రతినిధులు ఇసుక, సిలీకా, మైనింగ్, గ్రావెల్ అక్రమాల్లో తలదూర్చి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తున్నారు. ఏడాది కూటమి ప్రభుత్వ పాలన ఒడుదుడుకుల ప్రయాణంలా సాగుతోంది.

నేటి నుంచి బడులు ప్రారంభం..!

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చే కిట్స్ పూర్తి స్థాయిలో అందలేదని తెలుస్తోంది. పాఠశాలు ప్రారంభం కానున్న రోజు పుస్తకాలు, నోట్స్, స్కూల్ బ్యాగ్స్ , బెల్ట్, షూ, సాక్స్ విద్యార్థులకు అందాల్సిఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఇంకా అనేక కిట్స్ అందలేదని తెలుస్తోంది. విద్యార్థులకు 1,61,959 మందికి బ్యాక్ అందాల్సిఉంది ఇప్పటి వరకు 1,52,940 అందాయి. ఇంకా 9019 బ్యాగ్స్ అందాల్సిఉంది. షూ, యూనిఫాం, బెల్ట్, సాక్స్ ఒక్కటి కూడా ఇప్పటికీ అందుబాటులోకి రాలేదు. విద్యాశాఖ అధికారులు బదిలీల్లో తలమునకలై ఉన్నారు.

తైక్వాండో విజేతలకు ప్రతిభా పురస్కారాలు

ప్రజాశక్తి-కందుకూరు : గత నెల 28 నుంచి ఈనెల 1 వ తేదీ వరకు ఒడిశ్శాలోని కటక్ పట్టణంలో జరిగిన 8 వ ఓపెన్ తైక్వాండో నేషనల్ ఛాంపియన్ షిప్ లో నియోజకవర్గానికి చెందిన క్రీడాకారులు పతకాలు సాధించారు. బాలికల విభాగంలో బి. లక్ష్మీ అక్షర శ్రీ (బంగారు పతకం) సి. లక్ష్మీ ప్రియ (బంగారు పతకం) బాలుర విభాగంలో ఏ.మన్విత్ రాజ్ (బంగారు పతకం) జి. త్రినాథ్ (బంగారు పతకం) టి. ఉత్తం ప్రేమ్ సాత్విక్ (రజత పథకం) పి. సాయి శ్రీ వాత్సవ్ (రజత పథకం) సి. మోహిత్ కేసరి నందన్ (కాంస్య పథకం) లు సాధించిన క్రీడాకారులను శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు ఆధ్వర్యంలో వారికి శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ప్రతిభా పురస్కారాలను బుధవారం అందజేశారు. ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు మాట్లాడారు. కందుకూరుకి చెందిన విద్యార్థులకు పతకాలు రావడం అభినందనీయమన్నారు. జయవరపు కిషోర్, తైక్వాండో మాస్టర్ అబ్దుల్ సలాం,అఖిల్ ఉన్నారు.

పాఠ్యపుస్తకాలు పంపిణీకి సిద్ధం

ప్రజాశక్తి -గుడ్లూరు : నూతన విద్యా సంవత్సరం 2025-26)కు సంబంధించి పాఠ్య పుస్తకాలు విడుదలైనట్లు ఎంఇఒ గోవర్ధన్ బుధవారం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదు వుకునే విద్యార్థులందరికీ ఒకటో తరగతి నుంచి ఆరో తరగతి వరకు టెక్స్ పుస్తకాలు వర్క్ బుక్స్ నోట్ బుక్స్ గ్రాఫ్ బుక్స్ అందజేయటానికి వీలుగా గుడ్లూరు లో ఉన్న విద్యా వనరుల కేంద్రం దగ్గర నుంచి మండలంలోని పాం శాలలకు అందజే స్తామ న్నారు. విద్యార్థులందరికీ నాణ్యమైన మధ్యాహ్నం భోజనం పెట్టేందుకు 195 బస్తాలు సన్న బియ్యం 113 కేజీల బెల్లం 113 కేజీలు రాగి పిండి పాఠశాల కుకింగ్ ఏజెంట్లకి సరఫరా చేసినట్లు తెలిపారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహార పదా ర్థాలు విద్యార్థులకు అందజేయాలని ఎంఇఒ ఉపాధ్యాయులను ఆదేశించారు.

సిఐ, ఎస్ఐలకు అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూర్ టౌన్ ఆటో వర్కర్స్ (సిఐటియు) యూనియన్ ఆధ్వర్యంలో కందుకూరు సిఐ వెంకటేశ్వరరావుని ఎస్ఐ శివ నాగరాజుని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐ ,ఎస్ఐ ఆటో కార్మికుల సమస్యలు అడిగి తెలుసు కున్నారు. కందుకూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా ఆటోలు నడుపుకోవాలని ఆటోలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయొద్దని ,ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, మంచి నడవడికతో ఆటో కార్మికులు ఉండాలని తెలిపారు.. ఆటో యూనియన్ అధ్యక్ష ,కార్యదర్శులు, కోశాధికారి ఎం నరసింహ , డి మహేష్ బాబు , జి కోటేశ్వరరావు యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్ ఎ గౌస్ యూనియన్‌లో నియమ నిబంధనలు సిఐకి ఎస్ఐకి తెలిపినట్లు చెప్పారు. యూనియన్ నాయకులు టీ మాలకొండయ్య ,ఎస్ కే బాజీ ,మాలి, దార్ల నారాయణ, సిహెచ్ సురేష్, పల్లపు వెంకటేష్ ,గురిజాల దాసు, సిహెచ్ ఆదాం, అఖిలగుంట ఏసు, ఉమామహేశ్వరరావు, అడపా లక్ష్మణరావు, ముచ్చు మాలాద్రి, పోలయ్య పాల్గొన్నారు.

సిఐ వెంకటేశ్వరరావుని కలిసిన యూనియన్ నాయకులు

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎపిఒ

'ఉపాధి' కూలీలకు సూచనలు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలంలోని శాఖవరంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎపిఒ ఎ దయాసాగర్ బుధవారం పరిశీలించారు. హాజరైన కూలీలు, రిజిస్టర్ లో నమోదైన హాజరు శాతాన్ని తనిఖీ చేశారు. ఎండ వేడిమి దష్ట్యా కూలీల ందరూ ఉదయం 6 గంటలకే పనికి వచ్చి 10 గంటలకు ఇంటికి వెళ్లాలని సూచించారు. ఒకరి బదులు మరొకరు పనికి రాకూడదన్నారు. ప్రతి కూలీ తప్పనిసరిగా ప్రధానమంత్రి సురక్ష యోజన ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. పోకూరు గ్రామంలో జరుగుతున్న పనులను ఎంపిడిఒ కె నరేంద్ర దేవ్ తనిఖీ చేశారు. క్షేత్ర సహాయకులు నవులూరి సుబ్బానాయుడు, నవులూరి సునీత ఉన్నారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు కు చెందిన తమ తండ్రి పువ్వాడి శ్రీను(50) ఈనెల 8వ తేదీ నుంచి కనిపించడం లేదని ఆయన కుమారుడు మణికంఠ బుధవారం గుడ్లూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దీనిపై మిస్సింగ్ కేసు కింద నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకట్రావు తెలిపారు.

సిసి రోడ్డు ప్రారంభోత్సవంలో సబ్ కలెక్టర్‌శ్రీ పూజ

సిసి రోడ్డు ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని కోవూరు రోడ్డులో రూ. 18.03 లక్షలతో నూతనంగా నిర్మించిన సి.సి రోడ్డు, డ్రెయిన్‌ను బుధవారం సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు ముందు చూపుతో స్వర్ణాంధ్ర 2047 ముందుకెళ్తున్నారని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కే అనుష, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు పార్టీ నాయకులు పిడికిడి వెంకటేశ్వర్లు, చదలవాడ కొండయ్య, ముచ్చు శ్రీనివాసరావు, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, షేక్ మున్నా, గడ్డం మాలకొండయ్య, సవిడ బోయిన వెంకటకష్ణ, మంచిరాజు మురళి మోహన్, కొత్తూరి వెంకట సుధాకర్ వార్డు అధ్యక్షుడు ముప్పవరపు వేణు, గుమ్మ శివ, పీలా శ్రీనివాసరావు, పి మాధవ, కొమర రమణయ్య, ఓరుగంటి రామ్మూర్తి, చల్లా మహేంద్ర ఉన్నారు.

ప్రజాశక్తి -సైదాపురం : నూతన ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా బుధవారం మండల పరిధిలోని తుమ్మల తలపూరు గ్రామంలోని రూ. 32 లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్ల పనులను ప్రారంభించారు. వెంకటగిరి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి,డిపిఒ, ఎంపిడిఒ, , డిప్యూటీ ఎంపిడిఒ, మండల నాయకులు దిలీప్ చౌదరి, సుబ్రహ్మణ్యం నాయుడు, సర్పంచ్, ఆవుల హరిత, ఎంపీటీసీ శేషమ్మ, గిద్దలూరు శ్రీనివాసులు నాయుడు ఉన్నారు.

పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

తహశీల్దార్‌గా సుబ్బయ్య బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-కోవూరు: కోవూరు తహశీల్దార్‌గా మనుబోలు నుంచి బదిలీ అయి వచ్చిన సిహెచ్ సుబ్బయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కోవూరు తహశీల్దార్‌గా పనిచేస్తున్న నిర్మలానందబాబా నెల్లూరు ఆర్‌డిఒ కార్యాలయ డీఏవోగా బదిలీ కావడం విధితమే. అదేవిధంగా డిప్యూటీ తహశీల్దార్ ఎస్కే బషీర్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ సురేష్.. సీనియర్ అసిస్టెంట్ రాకేష్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్గా రమణయ్య, ఏఎస్వోగా రామ్మోహన్లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వీరికి రెవెన్యూ సిబ్బంది ఘన స్వాగతం పలికి సన్మానించారు.

పలుచోట్ల ఘనంగా పల్లె పండుగ

మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

ప్రజాశక్తి-విడవలూరు

నాగరికత ఎంత పెరిగినా నాగలి లేనిదే పని జరగదని రైతు లేనిదే పూట గడవదని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు బుధవారం మండలంలోని చౌకిచర్ల గ్రామంలో నిర్వహించిన ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న ప్రశాంతమ్మకు నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ఎడ్ల బండిపై ఊరేగించుకుంటూ గ్రామానికి తీసుకొచ్చారు. అనంతరం వ్యవసాయ పని ముట్లకు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎడ్ల బండిపై ఎక్కి ఏరువాక ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. వ్యవసాయానికి సంబంధించిన పండుగ ఏరువాక పౌర్ణమి అని, డెల్టా ప్రాంతమైన కోవూరులో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఉందన్నారు. సాగునీరు రైతులకు సరిపడా ఉందని, ఈ ఏడు పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తున్నారని, స్వర్ణాంధ్ర2047 ద్వారా వ్యవసాయం, మత్స్యకార రంగం, రవాణా రంగాల్లో అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంట కాలువల్లో ఎక్కడికక్కడ పూడికలు తొలగించి రైతులకు మేలు చేశామన్నారు.కార్యక్రమంలో టీడీపీ నేత బెజవాడ వంశీ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొమ్మి మురళీ రెడ్డి, అలగర వినోద్‌కుమార్, అశోక్ కుమార్‌రెడ్డి, శ్రీనివాసులు, సురేష్, ప్రభాకర్, విజయ్‌కుమార్, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు

అన్ని వనరులు ఉన్న కొడవలూరును పారిశ్రామిక కారిడార్‌గా తీర్చిదిద్దుతానని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చెప్పారు.ఆమె బుధవారం మండలంలోని పెయ్యలపాలెం గ్రామంలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.కోవూరు నియోజకవర్గంలో అన్ని వనరులు ఉన్న మండలమని ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామన్నారు. ఆమె పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం ముందు అనేక గ్రామాల్లో తాగునీటి సమస్యలు తమ దృష్టికి తెచ్చారని వాటిని పరిష్కరించామన్నారు. గ్రామంలో నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలతో మమేకమై సమస్యలను పరిష్కరించేలా చూడాలన్నారు. అదేవిధంగా కొడవలూరులోని పారిశ్రామికంగా ఉన్న కిసాన్ సేజ్ లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో పారిశ్రామికంగా వివిధ కంపెనీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామాలలో సిసి రోడ్లు తాగునీటి సమస్యలకు పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు నాప వెంకటేశ్వర్ల నాయుడు , జీవీఎన్ శేఖర్ రెడ్డి, ఎంపీడీఓ వెంకట సుబ్బారావు, తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి, ఎంఇఒ వసంతకుమారి, పంచాయతీరాజ్ శాఖ డీఈ మోహన్ రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు

రహదారుల అభివృద్ధి దేశానికి పట్టుగొమ్మలాంటివని, గత ప్రభుత్వం రోడ్ల అభివృద్ధికి తట్టెడు మట్టి కూడా వేసిన దాఖలాలు లేవని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు సెంటర్లో బుధవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 3.50 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న తారు రోడ్డు ఏర్పాటుకు శంకుస్థావన కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం కేవలం బటన్ నొక్కే పని చేసిందే తప్ప అభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారించిన దాఖలాలు లేవన్నారు.కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఆర్అండ్ డీఈ వరప్రసాద్, పంచాయతీరాజ్ డీఈ మోహన్‌రావు, నాయకులు ఇంతా మల్లారెడ్డి, నల్లపరెడ్డి సురేష్ రెడ్డి, జెట్టి మదన్మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.

కౌలు రైతులను ఆదుకోండి

ప్రజాశక్తి-విడవలూరు: కౌలు రైతులను ఆదుకోవాలంటూ బుధవారం మంగళగిరి సిసిఎల్ఎ ఆఫీస్ వద్ద అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి తుళ్లూరు గోపాల్ పాల్గొని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతుకు రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, రైతులు, పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా నిర్వహించారు.

మాట్లాడుతున్న పొగాకు బోర్డు అధికారిరాజగోపాల్‌రెడ్డి

నూతన సాంకేతికతను ఉపయోగించుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు

వికసిత కృషి సంకల్ప అభయాన్ కార్యక్రమం మండలంలోని కోవూరు గ్రామంలో సిటిఆర్ఐ,కెవికె ఆధ్వర్యంలో బుధవారం జరిగింది.ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు అధికారి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతును సుసంపన్నం చేయడం అందరి లక్ష్యం కావాలన్నారు. వికసిత కృషి సంకల్ప అభయాన్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం 29.05.25 నుంచి12.06.25 వరకు జరుపుతుందని తెలిపారు. పొగాకు సాగులో నూతన సాంకేతికత ను ఉపయోగించాలని తద్వారా ఆదాయం రెట్టింపు చేయాలని కోరారు. రైతు దేశానికి వెన్నెముక అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 1.5 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. దాదాపు 65 వేల గ్రామాలకు శాస్త్రవేత్తలు వెళ్తారని ఈ అవకాశాన్నీ రైతు సోదరులు వాడుకోవాలని చెప్పారు. పొగాకు సాగులో ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించి ఖర్చులు తగ్గించు కోవాలని, అంతేకాకుండా నాణ్యమైన పొగాకును పండించాలని చెప్పారు. పొగాకు బోర్డు ఎల్లప్పుడూ రైతు ఉన్నతికి కృషి చేస్తుందన్నారు. పొగాకు బోర్డు అనుమతి మేరకే పొగాకు సాగు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిటిఆర్ఐ కందుకూరు శాస్త్రవేత్త గంగాధర్, పౌల్ట్రీ శాస్త్రవేత్త రాజా రవీంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు ఈ ఘటనకు సం బంధించి న వివరాలిలా వున్నాయి. ఇందుకూరుపేట గ్రామానికి చెందిన ఎంపులూరు సతీష్ (30) మంగళ వారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. నెల్లూరు నుంచి ఇందుకూరుపేట గ్రామానికి సతీష్ వస్తుండగా తోటపల్లి గూడూరు మండలం, చిన్నచెరుకూరు క్రాస్ రోడ్డు వద్ద బైక్ అదుపు తప్పింది. కిందపడిపోయాడు. దీంతో సతీష్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టు మార్టం కోసం మృత దేహాన్ని నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తర లించారు.

మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

ప్రజాశక్తి-విడవలూరు

పల్లెలను పట్టణాలుగా మార్చి.. ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహాయ సహకారాలతో కోవూరు నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. బుధవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా విడవలూరు మండలకేంద్రంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం రూ.1.20 కోట్లతో నిర్మించనున్న విడవలూరు - వావిళ్ళ, అన్నారెడ్డిపాలెం - వరిని రోడ్లకు ఆమె శంకుస్థాపన చేశారు.

కావలి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)వారి కోర్టులో
I.A.No. 9/25
O.S.No. 154/09

Between:
కర్రెద్దుల ఆనందరావు,
S/o వెంకటయ్య, కావలి. - పిటిషనర్ / వాది
Vs
గుర్రంకొండ ప్రసన్న,
వగైరాలు - రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
To,
R11) **కర్రెద్దుల గీతావాణి,** W/o **రాజేష్,**
R12) **కర్రెద్దుల లీనా దయనా,** D/o **రాజేష్,**
R13) **కర్రెద్దుల సూర్య,** S/o **రాజేష్,**
R12, R13 లు మైనర్లు అయినందున గార్డియన్ తల్లి R11) **కర్రెద్దుల గీతావాణి,** R11) to R13) సాకిన్ : దగ్గుమాటి కల్యాణ మండపం దగ్గర,
యిందిరా నగర్, కావలి. అనువారికి,

ఈ నంబర్న పిటిషనర్ / వాది ఈ దావా లోని 8 వ ప్రతివాది అయిన కర్రెద్దుల రాజేష్ గారు చనిపోయినందున వారికి వారసులుగా మిమ్మలని యీ దావాలో 11 to 13 ప్రతివాదులుగా చేర్పించమని కోరి, L.R. పిటిషన్ దాఖలు చేసి ఉన్నందున మీకు నోటీసు నిమిత్తం వాయిదా **తే26-06-2025దికి** ఉండివున్నది. కనుక ఆరోజున మీకుగల ఆక్షేపణలను **ఉదయం 10.30 గంటలకు** పై కోర్టులో హాజరై, తెలుపుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమందు యక్స్ పార్టీగా తీర్మానించబడునని యిందు వల్ల తెలియజేయడమైనది.

వాయిదా : **26-06-2025**
B/O

ఇట్లు,
చింతాల వెంకటరావు,
పిటిషనర్ తరుపు అడ్వకేట్. కావలి.

కావలి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)వారి కోర్టులో
I.A.No.10/25
O.S.No.154/09

Between:
కర్రెద్దుల ఆనందరావు,
S/o వెంకటయ్య, కావలి. - పిటిషనర్ / వాది
Vs
గుర్రంకొండ ప్రసన్న,
వగైరాలు - రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
To,
R11) **కర్రెద్దుల గీతావాణి,** W/o **రాజేష్,**
R12) **కర్రెద్దుల లీనా దయనా,** D/o **రాజేష్,**
R13) **కర్రెద్దుల సూర్య,** S/o **రాజేష్,**
R12, R13 లు మైనర్లు అయినందున గార్డియన్ తల్లి R11) **కర్రెద్దుల గీతావాణి,** R11) to R13) సాకిన్ : దగ్గుమాటి కల్యాణ మండపం దగ్గర,
యిందిరా నగర్, కావలి. అనువారికి,

ఈ నంబర్న పిటిషనర్ / వాది ఈ దావా లోని 8 వ ప్రతివాది అయిన కర్రెద్దుల రాజేష్ గారు చనిపోయినందున వారికి వారసులుగా మిమ్మలని చేర్పించమని కోరి, L.R. పిటిషన్ దాఖలుచేయగా, సదరు పిటిషన్ లోని R12, R13 రెస్పాండెంట్లు మైనర్లు అయినందున వారికీ గార్డియన్ గా తల్లి అయిన 11వ రెస్పాండెంట్ కర్రెద్దుల గీతావాణి అయిన మిమ్ములను గార్డియన్ గా నియమించమని కోరి, U/ or 32 R3 ప్రకారం పిటిషన్ దాఖలు చేసి ఉన్నందున మీకు నోటీసు నిమిత్తం వాయిదా **తే26-06-2025దికి** ఉండివున్నది. కనుక ఆరోజున మీకుగల ఆక్షేపణలను **ఉదయం 10.30 గంటలకు** పై కోర్టులో హాజరై, తెలుపుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమందు యక్స్ పార్టీగా తీర్మానించబడునని యిందు వల్ల తెలియజేయడమైనది.

వాయిదా : **26-06-2025**
B/O.

ఇట్లు,
చింతాల వెంకటరావు,
పిటిషనర్ తరుపు అడ్వకేట్. కావలి.

In The Court of The Principal Senior Civil Judge : Nellore
I.P.No. 37 / 2025

Syed Sulthan Basha - Petitoner
Vs
1. Sd. Haidher Ali
2. R.Vijay
3. Tukaram
4. R.Sagar - Respondents

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటిషనరు అయిన **Syed Sulthan Basha** దివాలా తీసినందున ఇన్ సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై కోర్టులో **I.P.No. 37/2025** ను పిటిషన్ దాఖలు చేసియున్నందున సదరు I.P. పిటిషన్‌లో ఎవ్వరికైనను ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల **తేది: 06-10-2025** న వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసింది యావన్మందికి తెలియజేయడమైనది.

పి.శ్రీనివాస రావు, బి.ఎ.ఎల్., బి.ఎల్.,
పిటిషనర్ తరపు న్యాయవాది, నెల్లూరు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - కోవూరు: కోవూరు మండలం, పాటూరు గ్రామంలో బుధవారం మలేరియా నివారణ మాసోత్సవాలను పురస్కరించని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మలేరియా నివారణ అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారిణి హుసేనమ్మ మాట్లాడుతూ గ్రామస్తులు పరిసరాల పరిశుభ్రత వల్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మలేరియా వ్యాధి ఎనాఫిలిస్ ఆడదోమ కుట్టడం ద్వారా ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందుతుండన్నారు. దోమ కుట్టిన 8 నుంచి 12 రోజుల్లో వ్యాధి లక్షణాలు బయట పడతాయన్నారు. వెంటనే దీనికి చికిత్స చేయించుకుంటే వ్యాధి నయం అవుతుందన్నారు. వైద్య ఆరోగ్య ఆశాఖ మలేరియా నివారణ నిర్మూలన కోసం నిబద్ధతతో పనిచేస్తుందన్నారు. దానికి ప్రజల సహకారం పూర్తిగా అందించాలన్నారు. 2030 సంవత్సరానికి దేశం నుంచి మలేరియా తొలగింపు దిశగా చేసిన పథక రచనలో భాగంగా నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుండన్నారు. ఇంటి పరిసరాల్లో దోమలు లు పెరిగే ప్రవేశాలను గుర్తుంచి వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యల పట్ల ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. కార్యక్రమంలో నాగరాజు, హెల్త్ సూపర్వైర్ ఇలియాజ్, రాజేష్, ఆరోగ్య సిబ్బంది. కార్యకర్తలు ఉన్నారు.

NELLORE MUNICIPAL CORPORATION
Request For Proposal

ROC.No.94/DB/NMC/2025 **Dt: 11.06.2025**

Nellore Municipal Corporation hereby invites Request for proposal (RFP) for the preparation of DPR for Comprehensive Storm Water Drainage System to Nellore Municipal Corporation from the consultancies who are having experience in preparation of DPR for Storm Water drainage network duly reviewing the existing condition and providing of feasibility analysis, detailed planning, designs and estimates etc.,

The Interested parties can collect the RFP Document from 12.06.2025 onwards from the O/o Commissioner, Nellore Municipal Corporation, Contact No : 9849906618 or drop a mail to **commissioner_nellore@yahoo.co.in.**

The bid documents should reach the O/o Commissioner, Nellore Municipal Corporation on or before 18.06.2025 by 3:00 PM.

Commissioner, Nellore Municipal Corporation

పారిశుధ్య పనుల పర్యవేక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్:నెల్లూరు నగర పాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా బుధవారం స్థానిక 14 వ డివిజన్ ఆపిల్ కేఫ్ సెంటర్ నుంచి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు.దోమల నివారణ చర్యల్లో భాగంగా హ్యాండ్ ఫాగింగ్ మెషీన్ తో ప్రతిరోజూ చేసే ఫాగింగ్ ఆక్టివిటీని పర్యవేక్షిం చారు. పారిశుధ్య కార్మికుల హాజరు పట్టికను పరిశీలించారు.గైర్హాజరును తగ్గించాలని సూచించారు. . పారిశుధ్య వాహనాల తగు సమయానికి వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. చెత్త లేకుండా చూడాలని సూచించారు.



'జయ ఉష' అత్యుత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-కావలి

గత 50 సంవత్సరాలుగా విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతూ స్వర్ణోత్సవ వేడుకలకు కావలి "జయ ఉష" ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ సిద్ధమవుతోందని పాఠశాల వ్యవస్థపకులు సూర్యప్రకాశరావు తెలిపారు. అయన సూచనలు సలహాలతో అతి సాధారణ విద్యార్థులను సైతం అత్యుత్తమ ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్నామని పాఠశాల కరెస్పాండెంట్ ఊసా వెంకటరావు పేర్కొన్నారు. తమస్కూలు విద్యార్థులు యం.వేదవ్యాస్, ఎస్.వి.ఎస్. భావనశ్రీ 2024–25 విద్యాసంవత్సరం ఎస్ఎస్‌సి ఫలితాలలో 575/600 మార్కులు సాధించి, పాఠశాల కీర్తి బావుటాను ఎగురవేశారన్నారు. పరీక్షలకు 30 మంది విద్యార్థులు హాజరు కాగాన, వారిలో 16 మంది విద్యార్థులు 500/600కు పైగా మార్కులు సాధించారని వివరించారు. మిగిలిన అందరు విద్యార్థులు ఉన్నతమైన మార్కులు తెచ్చుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఇంతటి ఘన విజయాలను సాధించిపెట్టిన విద్యార్థులకు, వారిని తీర్చిదిద్దిన పాఠశాల ఉపాధ్యాయులకు ఆయన కృతజ్ఞతాభివందనలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, విశేష అనుభవం, అంకితభావం కలిగిన ఉపాధ్యాయులతో విద్యా బోధన చేయిస్తున్నామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో విశాలమైన తరగతి గదులు, విశాలమైన ఆటస్థలంతో సౌకర్యాలు ఉన్నాయన్నారు. వెనుకబడిన విద్యార్థులపై రెమిడియల్ క్లాసెస్ ద్వారా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. దూరప్రాంతాలకు బస్సు సౌకర్యం కలదన్నారు. నర్సరీ నుండి 10వ తరగతి వరకు నేటి నుండి అడ్మిషన్లు ప్రారంభమాయ్యాయని, తల్లిదండ్రులు త్వరపడి, వారి బిడ్డలను తమ పాఠశాలలో చేర్పించాలని కరెస్పాండెంట్ ఊసా వెంకటరావు పిలుపు నిచ్చారు.

14న తిరునాళ్లు

ప్రజాశక్తి -ఉదయగిరి : మండలంలోని గంగిరెడ్డిపల్లి గ్రామంలో వెలసి ఉన్న అనంతపూరి గంగాభవాని అమ్మవారి తిరునాళ్ల14 నుండి 17వ తేదీ వరకు జరగనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ 14న సీతారాముల వారి కళ్యాణం, గ్రామోత్సవం, 15న వన భోజనం, వసంతోత్సవం కార్యక్రమం, 16న కుంకుమ పూజ, 17న గ్రామోత్సవంతో తిరునాళ్లు ముగుస్తాయని తెలిపారు. జరగనున్న తిరునాళ్లకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

ఎస్ఎస్‌సి ఫలితాలలో 'విశ్వశాంతి' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-కావలి

2024–25 విద్యా సంవత్సరంలో ఎస్.ఎస్.సి. పరీక్షా ఫలితాలలో విశ్వశాంతి స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి, ప్రభంజనం సృష్టించారు. ఈ స్కూల్‌కు చెందిన విద్యార్థులు డి.భార్గవి 586/600, ఎన్.వెంగళరావు 577/600, సి.హెచ్. హంసిత 574 / 600, సి.హెచ్.హెష్మి573/600, జి.నిహారిక 563/600 మార్కులు సాధించిన పట్టణంలో తమ పాఠశాల కీర్తి బావుటాను ఎగురవేశారు. ప్రతీ ముగ్గురిలో ఒకరు 500 మార్కులపైన సాధించారు. పరీక్షలకు 35మంది హాజరు కాగా, 34 మంది ఉత్తీర్ణులయ్యారు. పాఠశాల కరెస్పాండెంట్ దేవినేని వెంకట రమణయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ సువిశాలమైన ఆట స్థలం, విశాల ప్రాంగణం ప్రశాంత వాతావరణంలో కావలి వెంగళరావు నగర్‌లో గత 34 సంవత్సరాలుగా అతి సాధారణ

విద్యార్థులను సైతం అసాధారణ శక్తులుగా తీర్చిదిద్దుతున్న విద్యాసంస్థ తమ విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యా సంస్థ అన్నారు. బాల బాలికలకు వేరువేరుగా ఇంటిని మరిపించే చక్కటి హాస్టల్ వసతి కల్పించి ఉన్నామన్నారు. రెసిడెన్షియల్ విద్యార్థులకు ప్రత్యేక కేర్ టేకర్, మెడికల్ చెకప్ సౌకర్యం ఉందన్నారు. 3వ తరగతి నుండి కంప్యూటర్ విద్యలో శిక్షణ, 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఐ.ఐ.టి, మెడికాన్, అబాకస్ లలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ ఎడ్యుకేషన్ క్లాసులు నిర్వహిస్తామన్నారు. స్పోర్ట్స్, గేమ్స్, డ్యాన్స్‌లలో ప్రోత్సాహం, స్కూల్ సమయం అనంతరం స్టడీ అవర్స్ నిర్వహిస్తామన్నారు. అడ్మిషన్లు నేటి నుండి ప్రారంభం అవుతున్నాయని, వివరాలకు 9440450119: 9440100182 మొబైల్ నెంబర్లను సంప్రదించాలని అయన పిలుపునిచ్చారు.

చెల్లాచెదురుగా పడిఉన్న వస్తువులు

మార్కెట్ కమిటీ కార్యాలయంలో చోరీ

ప్రజాశక్తి-ఉదయగిరి

స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది వివరాల మేరకు కార్యాలయంలోని చైర్మన్ గది, రెస్ట్ రూమ్, పరిపాలన మూడు గదుల్లోని వెంటిలేటర్ కిటికీలను పగలగొట్టి లోపలికి ప్రవేశించిన కంప్యూటర్, మానిటర్, వైర్లెస్ కీబోర్డ్ కనిపించలేదని గుర్తు తెలియని వ్యక్తులు వాటిని దొంగలించి ఉంటారన్నారు. యథావిధిగా ఉదయం కార్యాలయ తలుపులు తెరిచేలోగా చోరీ జరిగినట్లు భావించి పోలీసులకు ఫిర్యాదు చేయనున్నారు. ఈ చోరీ ఆకతాయిల పనేనని స్థానికుల ఆరోపిస్తున్నారు.

నాణ్యమైన విద్య 'వేదవ్యాస' సొంతం

- కరస్పాండెంట్ ఏపీ బాలాజీ

ప్రజాశక్తి-నెల్లూరు

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యంత ఫలితాలు సాధించడమే వేదవ్యాస లక్ష్మణ్ ఆ స్కూల్ కరస్పాండెంట్ ఏపి బాలాజీ అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వెలికి తీసి వారి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి సైకాలజికల్ కౌన్సిలింగ్ ద్వారా వారి విజయాలపై నమ్మకాన్ని పెంచుతున్నామన్నారు. అదేవిధంగా స్కూల్ ఆవరణంలో విశాలమైన ఆట స్థలం అనుభవజ్ఞుల ఉపాధ్యాయులతో క్రీడల్లో శిక్షనిస్తున్నామని వివరించారు. విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని విజయాలు పరంపరం భవిష్యత్తులో కూడా కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా స్కూల్ అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు.

వెంకట అభ్యాస స్కూల్ అద్భుతాలు

ప్రజాశక్తి-కావలి

విద్యార్థి స్థాయి ఎదైనా విశిష్ట ఫలితాలు సాధించడమే లక్ష్యమని కావలి గాయత్రీ నగర్ లోని వెంకట అభ్యాస స్కూల్ కరెస్పాండెంట్ బోడిపూడి కొండప నాయుడు (చిన్నా) తెలిపారు. బుధవారం అయన పాఠశాలలలో అడ్మిషన్లు ప్రారంభమవుతున్న సందర్భంగా ప్రజాశక్తి తో మాట్లాడారు. ఇటీవల విడుదలైన ఎస్.ఎస్.సి. పరీక్షా ఫలితాలలో కావలి వెంకట అభ్యాస స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి అద్భుతాలు సృష్టించారు. ఈ స్కూల్ విద్యార్థిని వై.మోహన లక్ష్మి ప్రణవి 589/600 మార్కులు సాధించి, ప్రథామ ర్యాంక్ సాధించి, పాఠశాల కీర్తి బావుటాను ఎగురవేసింది. వి.ఎ.ఎస్. విద్యార్థులు ఏ.అక్షిత 585/600, ఎస్.కె.ఎం. నసీరుద్దీన్ 581/600, మరోవిద్యార్థి ఎం.హర్షవర్ధన్ 579/600, సి.హెచ్. శివకార్తీక్ 567/600, వి.దిలీప్ 564/600, ఎస్.కె.ఎ. సుల్తానా 555మార్కులు సాధించారు. 9మంది విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించగా, 14 మంది 500కి పైగా మార్కులు తెచ్చుకోగా, మరో 8మంది 400కి పైగా మార్కులు సాధించారు. కాగా పరీక్షకు హాజరైన అందరు విద్యార్థులు ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. ఇంతటి ఘన విజయాలను సాధించిన విద్యార్థులను కావలి ఎం.ఎల్.ఎ. దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఘనంగా అభినందించారు. జిల్లా విద్యాశాఖాధికారి బాలాజీ, కావలి ఆర్.డి.ఒ. ఎం. సన్నీవంశీ కృష్ణ, మండల విద్యాశాఖాధి కారులు ఎం.వెంకట సుబ్బయ్య, బండి గోవిందయ్య, పాఠశాల కరెస్పాండెంట్ బి.కొండప నాయుడు అభినందించారన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం వ్యాన్, బస్సు సౌకర్యాలు కలవన్నారు. పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులున్న వారి గ్రామాలలోనే ట్యూషన్ సదుపాయం కల్పిస్తామన్నారు. తమ ఆధ్వర్యంలో కావలి వాయునందన ప్రెస్ వీధిలో అభ్యాసా ఇంగ్లీష్ మీడియం స్కూల్, కందుకూరు డివిజన్, లింగసముద్రం మండలం పెద్దపవని గ్రామంలో ప్రతిభ బాలవిద్యాలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్, గుడ్లూరు మండలం చేవూరు గ్రామం ఆధ్వర్యంలో సాయి ఇంగ్లీష్ మీడియం స్కూళ్లను నడుపుతున్నట్లు ఆయన సగర్వంగా తెలిపారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఎం.ఎల్.ఏ. దగుమాటి వెంకట కృష్ణారెడ్డి

విలువలే పర్వతరెడ్డి మార్గదర్శకాలు

ప్రజాశక్తి-నెల్లూరు

విలువలే మార్గదర్శకాలుగా నిలుస్తూ, సామాన్య స్థాయి నుంచి అసాధారణ స్థాయిలో సేవలు అందిస్తూ.. తన ఎదుగుదలను నిరూపించుకున్న వ్యక్తి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎంఎల్సి, వైసిపి నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కష్ణ చైతన్య కళాశాలను స్థాపించి కొంతమంది పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడమే కాకుండా.. అనంతరం శాసనమండలి సభ్యులుగా ఎన్నికై ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం నిత్యం అటు మండలిలోనూ ఇటు బయట పోరాడి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చూపారు. తదనంతరం వైసిపి నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా నియమితులై రాజకీయ రంగంలో రానిస్తున్నారు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.

ఇలా సమాజంలో సామాన్యుడిగా.. సమాజ సేవకుడిగా పేరుందిన ఆయన గురించి మరిన్ని విషయాలు..

నెల్లూరు సర్వోదయ కళాశాలలో ఇంటర్ డిగ్రీ పూర్తి చేశారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎంఎస్‌సి మ్యాథమెటిక్స్ పూర్తిచేసి. అనంతరం ఎంబిఎ చేశారు. 1994లో నెల్లూరు విఆర్ కళాశాలలో పార్ట్ టైం అధ్యాపకుడిగా.. వత్తి జీవితాన్ని ప్రారంభించారు. 1998లో గురువు కృష్ణారెడ్డితో కలిసి కృష్ణచైతన్య విద్యాసంస్థలను ప్రారంభించారు. నభూతోనభవిష్యత్‌గా కృష్ణచైతన్య విద్యాసంస్థల ద్వారా.. ఎంతోమంది పేద మధ్యతరగతి విద్యార్థులకు.. నాణ్యమైన విద్యను అందిస్తూ.. నెల్లూరులో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.

ప్రస్తుతం వారి కళాశాలలో 16వేల మంది విద్యార్థులు విద్యను అందుకుంటున్నారు. కళాశాలలో తక్కువ ఫీజుతో విద్యార్థులకు విద్యనందిస్తూ కొంతమంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నారు. 2019లో నెల్లూరు జిల్లా రెడ్‌క్రాస్ శాఖ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి కరోనా కష్ట సమయంలో రెడ్‌క్రాస్ ద్వారా ఎంతోమందికి సేవలందించారు. లాక్‌డౌన్ సమయంలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో పేదలు యాచకులు వలస కార్మికులకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి అందులో సుమారు 85వేల మందికి నాణ్యమైన భోజనాలు అందజేశారు. ప్రతిరోజు బాధితులకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కరోనా కష్ట కాలంలో ప్లాస్మా సేకరించి ఎంతోమంది కోవిడ్ బాధితులకు సరైన సమయంలో ప్లాస్మా అందించి వారి ప్రాణాలను కాపాడారు. ఇలా రెడ్‌క్రాస్ చేసిన సేవలకు నెల్లూరు రెడ్‌క్రాస్ దేశవ్యాప్త గుర్తింపు లభించింది. రెడ్‌క్రాస్ ద్వారా ఎంతోమందికి ఆక్సిజన్ కాన్సన్ ట్రేటర్స్, ఆక్సిజన్ సిలిండర్స్ సకాలంలో అందించి.. రెడ్‌క్రాస్ సేవలను విస్తృతం చేశారు. కోవిడ్ ఆంక్షలు తొలగిస్తున్న సమయంలో సొంత ఖర్చులతో బస్సులు ఏర్పాటు చేసి వలస కూలీలను స్వస్థలాలకు పంపారు.అంతే కాకుండా రెడ్‌క్రాస్ ద్వారా 400మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అమార్చే కార్యక్రమం చేపట్టారు. రెడ్‌క్రాస్ ట్రస్ అభివృద్ధికి రూ.25 లక్షలు రాష్ట్ర గవర్నర్ అందజేసి చంద్రశేఖర్ రెడ్డి తన సేవా గుణాన్ని చాటుకున్నారు. అనంతరం తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ఎంఎల్సిగా విజయాన్ని అందుకొని ప్రభుత్వం ప్రయివేటు ఉపాధ్యాయులకు ఎనలేని సేవలు అందిస్తున్నారు. మొదటగా ప్రభుత్వం పెద్దలతో మాట్లాడి మహిళా ఉపాధ్యాయులకు చైల్డ్ లీవ్స్ ను వారి సర్వీస్‌లో (రిటైర్మెంట్ లోపు) ఎప్పుడైనా వాడుకునే విధంగా ఉత్తర్యులను తీసుకువచ్చారు. అలాగే ప్రయివేట్ పాఠశాలలకు ఉన్న మూడు సంవత్సరాల గుర్తింపును 8 సంవత్సరాలకు పెంచి ప్రయివేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు ఊరట కలిగించారు. అలాగే ప్రభుత్వ కాంటాక్ట్ అధ్యాపకులకు రెన్యువల్ వేగంగా ఇప్పించడం వారి సీఎల్స్ ను 15 కు పెంచడం కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్దీకరణకు కృషి చేశారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం పెద్దలను కలిసి సమస్యలు వివరించి వాటి సాధనకు అనునిత్యం పాటుపడుతున్నారు.

నిరంతర స్ఫూర్తి 'శేషస్కూల్'



ప్రజాశక్తి-నెల్లూరు : చదువు చెప్పడమే కాదు చదువును నేర్పించాలి అనే శేష స్కూల్ లక్ష్యం చిన్నారుల్లో నిరంతరం స్ఫూర్తిని జ్వాలింప చెయ్యాలనేది చేస్తే స్కూల్ గేయం తల్లిదండ్రుల కలల సాకారానికి శాశ్వత చిరునామాగా నిలిచిన విలువలతో కూడినవి విద్యాలయం బుజబుజ నెల్లూరులోని శేష ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ చదువుకు ఆలయమే కాదు సంబరాలుకు నిలయం కూడా వేడుకలకు వేదిక మాత్రమే కాదు విజయాలకు కూడిక కూడా 2024-25 పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 576, 573, 567, 561 మార్కులతో గణన థెరిస్సా, సౌమ్య దియాన్సి, సంతోష్ కుమార్, సాధ్య శ్రీ ప్రభంజనం సృష్టించారు. శేష స్కూలుకు అత్యంత విజయాన్ని అందించారు. సాంస్కృతిక సాంప్రదాయానికి నిలువెత్తు నిరసనగా సంక్రాంతి సంబరాలు అంటే విధంగా జరుగుతాయి. నరనరం గుండెల నిండా దేశభక్తిని నింపుకొని అహంకారంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు జరుగుతాయి గణతంత్ర దినోత్సవం వేడుకల్లో పోలీస్ పేరెంట్ గ్రౌండ్లో 82 మంది విద్యార్థులు వీర భారత పుత్రులకు ఉత్తమ నిత్యం ద్వారా వందనాలు అర్పించి అందరిని మెప్పించి కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపకం అందుకొని శేష స్కూల్ ఘనతను చాటారు. అద్వితీయ మన ప్రతిభతో పాటు అరుదైన విజయం సాధించిన మరో అంశం తీయ దేశాలలో ఒకేసారి జరిగిన సతక పద్యార్చని 20మంది విద్యార్థులతో జరిగిన శతక పద్యార్చని మారుమూల గ్రామమైన బుజబుజ నెల్లూరు నుండి హిమాలయ శిఖరంగా ఎగసి అంగారాజ్యమైన అమెరికాలోని తానా సంస్థ నుండి సర్టిఫికెట్ను సాధించారు ఆంధ్రప్రదేశ్లో సభ చరిత్రలో ఎప్పుడు జరగని విధంగా 12 బహుమతులు గెలుచుకొని బాలోత్సవ చరిత్రను తిరగరాసి శేష స్కూల్ కీర్తి కిరీటంలో మరో మైలురా ఇలాంటి విజయాన్ని అందించి అందరితో నిరాజనాలు అందుకున్నారు శేష స్కూల్ చిన్నారులు అత్యంత వైభవంగా సైన్స్ పార్క్ 24 కే నిర్వహించిన వినోదమే కాదు విజ్ఞానాన్ని పొందడంలో తమకు తాము సాటి అని సత్తా చాటి అందరినీ అలరించారు. మహిళా సాధికారతను పాఠశాలలో నెలకొల్పడేమే కాక మహిళా దినోత్సవం రోజు మహిళలకు ఉపాధ్యాయులకు చీర సార్ నిచ్చి స్మార్చిత రీతిలో సత్కరించి శేష సర్వదా అభినందనీయుడు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు కస్తూర్బా కళాక్షేత్రంలో కలెక్టర్ సమక్షంలో అద్భుతమైన నిత్య ప్రదర్శన జరిపి ప్రశంసలు అందుకొని శేష స్కూల్ బాగుంటాను విజయవంతంగా ఎగురవేశారు. జాతి భవితత్వాన్ని నిర్దేశించే సష్టికర్త అయిన గురువులను ఉపాధ్యాయ దినోత్సవం రోజు సన్మానించి గురువులు పట్ల గౌరవాన్ని పిల్లలలో కలగజేసి కులమతాలకతీతంగా క్రిస్మస్ వేడుకలు కమనీయంగా జరుగుతాయి.

నాణ్యమైన బోధనే లక్ష్యం

- 'ఎల్ ఎల్ ఎఫ్' స్కూల్ కరస్పాండెంట్ ఈ.కృష్ణచైతన్య

ప్రజాశక్తి-నెల్లూరు

నాణ్యమైన బోధనలతో మంచి ఫలితాలు సాధిస్తూ ముందుకు పోతున్నామని ఎదుగుతామని ఎల్ఎల్ఎఫ్ స్కూల్ కరస్పాండెంట్ ఈ.కృష్ణ చైతన్య అన్నారు. అలాగే చదువుపై భయం లేకుండా తమ ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దుతు న్నారని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వెలికి తీసి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని అదేవిధంగా వెనుకబడిన విద్యార్థులు గుర్తించి వారిని సైకాలజికల్ కౌన్సిలింగ్ ద్వారా వారికి విజయాలపై నమ్మకాన్ని పెంచుతున్నామని ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ సృజనాత్మకతను, విద్యార్థులు వెలికి తీసేందుకు ప్రోత్సాహం ఉంటుందని కమ్యూనికేషన్ ఏకాకతకు ఉపయోగించే యోగ ఇరిటేషన్ క్లాసులు ఇండో ఔట్డోర్ స్పోర్ట్స్ ప్రోత్సాహం స్కూల్లో స్కిట్‌గా ఇంగ్లీషులో మాట్లాడడం స్కూల్లో చేరిన వెంటనే హ్యాండ్ రైటింగ్ పై మరింత మార్పులు తీసుకురావడం మేనేజ్మెంట్ ప్రత్యక్ష బోధన పర్యవేక్షణ ప్రతి విద్యార్థిపై వ్యక్తిగతతో సర్వతో ముఖాభివృద్ధికి తోర్పడడం కలిగి ఉంటుందన్నారు. అదేవిధంగా స్కూల్ ఆవరణంలో విశాలమైన ఆట స్థలం అనుభవజ్ఞులను ఉపాధ్యాయతో క్రీడల్లో శిక్షణ ఇస్తున్నామని వివరించారు. స్కూల్ బస్సు సౌకర్యం కలిగిస్తున్నామని తెలిపారు. అడ్మిషన్లు జరుగుతున్నాయని, విద్యార్థుల తల్లిదండ్రులు సంప్రదించాలని తెలియజేశారు.

ఎస్ఎస్‌సి ఫలితాలలో 'నలంద' ప్రభంజనం

ప్రజాశక్తి-కావలి

2024 - 25 సంవత్సర ఎస్.ఎస్.సి. పరీక్షా ఫలితాలలో కావలి నలంద సి.బి.ఎస్.ఇ. ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థి టి.ప్రణీత్ 593/600 మార్కులు తెచ్చుకుని ప్రముఖ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా నలంద విద్యాసంస్థల అధినేత ఎం.డి. మజహార్ సదరు విద్యార్థిని ఘనంగా అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఎవరైతే నేటి విద్యా విధానంలో క్రమశిక్షణ, పట్టుదల, అంకిత భావంతో చదువుతారో వారు తప్పక విజయం సాధిస్తారని తెలియజేశారు. మా విద్యార్థి ప్రణీత్, జి.కేతన్ ఈ విలువలు కలిగి చదవడం వల్ల నేటి ఫలితాలలో ప్రధమ స్థానంలో నిలిచారన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులను చదువులలో ముందు వరుసలో నిలబడేటట్లుగా వారిమీద శ్రద్ధ వహించి, వారి విజయానికి బంగారు బాటలు వేయడంలో తమ ఉపాధ్యాయులు, తాము కృషి చేయడం వల్ల, తల్లిదండ్రుల సహకారం ఇంతటి విజయానికి కారణమన్నారు. పరీక్షలకు 40మంది విద్యార్థులు హాజరైతే, వారిలో 30మంది విద్యార్థులు 500 మార్కులు సాధించారని, మిగిలిన అందరు ఫస్ట్ క్లాస్‌లోనే ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. తమ స్కూల్లో ఐ.ఐ.టి, మెడికల్ ఫౌండేషన్ తరగతులలో, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో, అత్యుత్తమ విద్యా బోధన చేస్తున్నామన్నారు. బాల, బాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతులు కలవన్నారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణలో స్టడీ క్లాసులు నడుపుతున్నామని కరెస్పాండెంట్ మజహార్ తెలిపారు.

ఉత్తమ బోధనే విజయకృష్ణ స్కూల్ గేయం

- డైరెక్టర్ ఈ.వెంకటరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

ఉత్తమ విద్యా బోధన ద్వారా సమాజానికి మంచి పౌరులుగా అందించడమే విజయ కృష్ణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ ఈ.వెంకటరెడ్డి పేర్కొన్నారు. నూతన విద్యా బోధన పద్ధతులు సంహితంగా మెలిగే అధ్యాపకుల బృందం ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ సృజనాత్మకతను విద్యార్థుల నుండి వెలికి తీసేందుకు అదనపు ప్రోత్సాహం ఉండేలా చూస్తారు. కమ్యూనికేషన్ స్కిల్స్‌పై ప్రత్యేక దృష్టి ఏకాగ్రతకు పకరించే యోగా మెడిటేషన్ క్లాసులు ఇండోర్ ఔట్డోర్ స్పోర్ట్స్ ప్రోత్సాహం స్కూల్లో స్థితిగా ఇంగ్లీషులో మాట్లాడడం స్కూల్లో చేరిన వెంటనే హ్యాండ్ రైటింగ్‌లో మంచి మార్పులు తీసుకురావడం మేనేజ్మెంట్ ప్రత్యక్ష బోధన పర్యవేక్షణ ఉంటుంది. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగతలతో శ్రద్ధతో సర్వతోముకాభివృద్ధికి తోరపడటం, అదేవిధంగా స్కూల్‌లో అడ్మిషన్స్ జరుగుతున్నాయని తెలియజేశారు.



బాలికపై అత్యాచారయత్నం

ప్రజాశక్తి - ఉదయగిరి

స్థానిక సిహెచ్‌సిలోని ఓ డాక్టర్ బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించాడని బుధవారం ఆమె బంధువులు డాక్టర్ దాడికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. వివరాల మేరకు.. పట్టణంలోని ఓ బాలికకు చెవి నొప్పి రావడంతో సిహెచ్‌సి కి రాగా అక్కడ డాక్టర్ ప్రశాంత్ చిన్నారికి చికిత్స చేస్తూ అసభ్యకరంగా ప్రవర్తించారని బాలిక ఏడుస్తూ బయటికి రావడంతో ఆగ్రహించిన కుటుంబీకులు డాక్టర్‌పై దాడికి యత్నించారు. పోలీసులు ఆసుపత్రికి చేరుకొని డాక్టర్ దాడిని అడ్డుకొని పరిస్థితిని ఉధృతం కాకుండా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మైనర్ బాలిక తల్లి ఫిర్యాదుపై ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి విచారణ చేపట్టారు.

తహశీల్దార్‌గా పద్మజాకుమారి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు తహశీల్దారుగా పద్మజా కుమారి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వ బదిలీల్లో భాగంగా ఆత్మకూరులో విధులు నిర్వహిస్తున్న సుధీర్ స్థానంలో నెల్లూరు కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న పద్మజా కుమారిని ఆత్మకూరుకు నియమించారు. దాంతో ఆమె బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన తహశీల్దారుకు సిబ్బంది పుష్ప గుచ్ఛాలు అందచేసి స్వాగతం పలికారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

నేడు, రేపు బస్‌పాస్ కౌంటర్‌కు సెలవు

ప్రజాశక్తి-కావలి

గురు, శుక్రవారాలలో స్టూడెంట్ బస్సు కౌంటర్ పనిచేయ్యదని ఎపియస్ ఆర్‌టిసి, కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంకు సంభందించి, నూతన సాఫ్ట్వేర్ డౌన్లోడ్ చేస్తున్నందున స్టూడెంట్ బస్సు పాస్ కౌంటర్‌కు గురువారం, శుక్రవారం సెలవు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. శనివారం అనగా జూన్ 14వ తేదీ నుండి విద్యార్థులకు బస్సు పాసులు ఇస్తామని ఆయన పేర్కొన్నారు.

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

ప్రజాశక్తి-కావలి

సమాజంలో బాల కార్మికులు పెరుగుతున్నారని దాని కోసం పౌర సంస్థలు నిరంతరం కృషి చేసి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించి, బాలల భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. బడిబయట పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. దాని కోసం మేధావులు ఉద్యోగులు తల్లిదండ్రులు నిరంతరం కృషి చేయాలన్నారు.

'ఉపాధి' సిబ్బందితో సమీక్ష

ప్రజాశక్తి-సీతారాంపురం : సీతారాంపురం మండలంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులపై సిబ్బందితో బుధవారం ఎపిఒ శ్యామల సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కూలీల హాజరు, ఆన్లైన్ నమోదు పనుల ఏర్పాటు అంశాలను సమీక్షించారు.

అనుమానాస్పదంగా కూలీ మృతి

ప్రజాశక్తి-కోవూరు : దినసరి కూలిపని చేసుకొంటూ జీవనం సాగిస్తున్న వ్యక్తి అనుమానాస్పదంగా బిల్డింగ్ మూడవ అంతస్తు నుంచి పడి మృతి చెందిన సంఘటన పడుగుపాడు అల్లాజల ప్రసాదం సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. పోలిసుల కథనం మేరకు.. తమిళనాడు రాష్ట్రంలోని ఆరంబాకకు చెందిన దక్షాధి అరులు తోటపల్లి గూడూరు మండలం, ఈదూరుపాలెంకి చెందిన దక్షాధి షర్మిలగత 13 సంవత్సరాల క్రితం వివహం చేసుకొన్నారు. నీ భర్త పనిదగ్గర మూడవ అంతస్తు నుంచి పడి ఉన్నాడు అని చెప్పిన వెంటనే బార్య షర్మిల సంఘటనా స్థలానికి వచ్చేసరికి సహచర కూలీలు ఆటోలో కోవూరు ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకొని వెళ్ళడంతో షర్మిలకుడా అక్కడికి వెళ్ళింది. అక్కడ అరులును పరిశీలించిన డాక్టర్‌లు హాస్పిటల్ కి రాకముందే మృతిచెందాడని చెప్పారు. తనభర్త తలపైన బలమైన గాయంతోపాటు ఒంటిపైన అక్కడక్కడ ఒత్తుడికి గురైనట్టుగా కనిపిస్తుందని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని వైద్యశాలలోనే ఉంచారు.

సంక్షేమ పథకాలను వివరించాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

మండలంలో టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది అధికారులు ఏం చేస్తున్నారని ప్రజలకు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అందించాలి కదా అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రశ్నించారు. మండలంలోని పెనుబల్లి దళితవాడలో పలు అభివృద్ధి కార్యక్రమాలను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు పెద్దఎత్తున తమకు ఇళ్ల స్థలాలు లేవని ఇల్లు మంజూరు కాలేదని ఆమె వద్దకు వినతలు తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ఆమె లబ్ధిదారులు తమ వద్దకు పెద్ద ఎత్తున వస్తున్నారంటే నాయకులు సచివాలయ సిబ్బంది వివిధ శాఖల అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించింది. గ్రామంలో ఎవరు లబ్ధిదారులు ఉన్నారు ఎవరికి అర్హత ఉందో గుర్తించి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వారికి అందించాలని హెచ్చరించారు. అనంతరం మాట్లాడుతూ పెనుబల్లి ఎస్సీ కాలనీలో రూ.10లక్షలతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే రూ.5లక్షలతో గ్రావెల్ రోడ్లను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రజలకు అన్నివిధాల సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళతో చంద్రబాబు రాష్ట్రాన్ని అన్ని విధాల సమన్యాయం చేస్తున్నారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో కోవూరు నియోజకవర్గంలోని ప్రతి మండలానికి అభివృద్ధి నిధులను మంజూరు చేసి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అన్ని రకాల రైతులకు న్యాయం చేసామన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతకు డిఎస్‌సిలను విడుదల చేసి ఉద్యోగ అవకాశాలను కల్పించామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓడా పెంచలయ్య, మహేంద్ర, నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, పట్టణ, రూరల్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, బెజవాడ జగదీష్, బత్తల హరికృష్ణ, ఎంపిడిఒ శ్రీహరి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

స్వర్ణాంధ్ర -2047 విజన్ యాక్షన్ ప్లాన్‌ను ఒక పవిత్ర గ్రంథంగా భావించి, భవిష్యత్ తరాల అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర -2047 ఆత్మకూరు నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ అమలుపై అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, జర్నలిస్టులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల మేరకు విజన్ యాక్షన్ ప్లాన్‌లో ఆత్మకూరు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికపై దిశానిర్దేశం చేశారు. తొలుత రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, ఆర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్, విద్యుత్, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు రానున్న ఐదేళ్లలో ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టనున్న స్వర్ణాంధ్ర -2047 ప్రణాళికలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడం, పరిశ్రమల స్థాపనతో యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, పి-4 వంటి పది సూత్రాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రధాని మోడీ వికసిత్ భారత్ - 2047 లక్ష్యాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన గొప్ప ఆలోచనే స్వర్ణాంధ్ర - 2047 విజన్ ప్లాన్ అని విజన్‌ప్లాన్ ముఖ్య ఉద్దేశాన్ని మంత్రి వివరించారు. 12వ తేదీ నుంచి తల్లి వందనం పథకాన్ని ప్రారంభిస్తున్నామని, అన్నదాత సుఖీభవ పథకం రైతులకు రూ.20వేలు కూడా అందిస్తామని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వెంకటరమణమ్మ, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, ఆత్మకూరు ఆర్‌డిఒ పావని, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, సోమశిల ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కేశవచౌదరి, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ రఘురామయ్య, ఆర్అండ్‌బి, పిఆర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇలు గంగాధర్, అశోక్‌కుమార్, వెంకటరమణ, పలువురు ఇంజనీరింగ్ అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, పలు శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సిఐ ఫిరోజ్‌కు సత్కారం

ప్రజాశక్తి-కావలి

వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్ బాషా ఆధ్వర్యంలో కావలి ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్సెక్టర్ ఫిరోజ్‌ను బుధవారం స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఇటీవల కావలి తహశీల్దారు ఆఫీస్ ఎదురుగ లేక్ వ్యూ హెూటల్, దగ్గర.ఒక హెూటల్ కార్మికుడు, కావలి ఇందిరమ్మ కాలనీ నివాసి,చంద్రశేఖర్ అటువైపుగ పోతూ, గుండె నొప్పితో బాధ పడుచు కుప్పకూలిపోవడం జరిగింది. ఆ సమయంలో అటు వైపు వెళ్తూ గమంచిన కావలి వన్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ షేక్ ఫీరోజ్ మానవత దృక్పథంతో చంద్రశేఖర్‌కు సిపిఆర్ నిర్వహించి వెంటనే హాస్పిటల్ కు తరలించి, ఒక నిరుపేద ప్రాణాలు కాపాడి, వారి కుటుంబలో వెలుగులు నింపారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఫిరోజ్‌కు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, దుశ్శాలువా, పూలబొకేతో ఘనంగా, సత్కరించి, హృదయపూర్వక ధన్యవాదాలు, అభినంద నలు తెలియజేశారు. కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఫిరోజ్, సబ్ ఇన్‌స్పెక్టర్ షేక్.జమాల్, గౌరవ అధ్యక్షులు షేక్. బాషా, వాయిస్ ఆఫ్ ముస్లిం మైనారిటీ మొఘల్ సలీం బేగ్, హెల్పింగ్ హాండ్స్ మాల్యాద్రి, రత్నమ్మ ఫౌండేషన్, ఎం.వి.ఎన్. ప్రసాద్ రావు, మీకోసం దిలీప్ కుమార్, హ్యాపీ సేవా సంస్థ, ఘని బాషా, రహీమ్ చారిటబుల్ ట్రస్ట్ ఎమ్.డి. అలీం, జాగో షేక్. జమీర్, గుడ్ మెన్ బ్రహ్మయ్య, ఎంపీజే రఫీ అహమ్మద్, ఘంటశాల రామచంద్రయ్య, ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ దామ మధుసూదన్ రావు, పూల చాన్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డిపో 14వ మహాసభలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మాట్లాడుతున్న కట్టా సుబ్రహ్మణ్యం

ఆత్మకూరు డిపో ఎపిఎస్ ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో 14వ మహాసభ స్థానిక సిపిఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభ అధ్యక్షులు పెంచలరావు అధ్యక్షతన చేపట్టారు. ఈ సమావేశంలో ఎస్‌డబ్ల్యూ డిప్యూటీ జనరల్ కార్యదర్శి కట్టా సుబ్రహ్మణ్యం, ఆత్మకూరు డిపో కార్యదర్శి భాస్కర్ మాట్లాడారు. అనంతరం ఈ మహాసభలో డిపో నూతన కమిటీని ఎన్నుకున్నారు. డిపో గౌరవాధ్యక్షులుగా షేక్ మొహమ్మదాలి అధ్యక్షులుగా ఎన్.భాస్కర్, కార్యదర్శిగా ఎ.వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శిగా ఎం.చెన్నయ్య, కోశాధికారిగా ఎం. పి. నరసింహులు ఎన్నికయ్యారు. 21మందితో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మహాసభకు ఎన్‌డబ్ల్యు జోనల్ కార్యదర్శి ఎస్‌కె. ఖాజావలీ, డీప్యూటీ జనరల్ కార్యదర్శి కట్టా సుబ్రహ్మణ్యం, రీజియన్ ప్రెసిడెంట్ ఎన్.రాజశేఖర్ సిఐటియు డివిజన్ కార్యదర్శి శివయ్య, సిఐటియు మండల కార్యదర్శి కొండమూరి హాజరత్తయ్య, ఎస్‌డబ్ల్యుఎఫ్ రీజినల్ వైస్ ప్రెసిడెంట్ యు.నరసింహులు, డిపో కార్యదర్శి ఎన్.భాస్కర్, బాలకృష్ణ, వెంగళరావు, ఖాజారంతుల్లా ఎన్.సుధాకర్ రెడ్డి, సుందరయ్య, ఎస్‌కె.ఫకృన్ ఎక్కువ సంఖ్యలో సభ్యులు హాజరయ్యారు.

ఎంఎల్ఎకు జనసేన శుభాకాంక్షలు

ప్రజాశక్తి-దుత్తలూరు

ఉదయగిరి నియోజకవర్గ మండల జనసేన ఇన్‌ఛార్జి నాయకులు బుధవారం వింజమూరులోని టిడిపి కార్యాలయంలో ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌కు ఏడాది పూర్తయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. పిఒసి కొట్టె వెంకటేశ్వర్లు, డి రవి, ఏ రవీంద్ర, జిల్లా కార్యదర్శి చైతన్య, సీనియర్ నాయుకులు కె శ్రీనివాసులు, రసూల్ పఠాన్, టీ మురళి, ఏ వెంకట్, బి సత్యనారాయణ, పి.కిరణ్, అల్లూరి రవీంద్, నిమ్మలపల్లి రామచైతన్య, శ్రీనివాసులు, రసూల్ పఠాన్, తోట మురళి ఆకుల వెంకట్, బండారు సత్యనారాయణ, పెట్లూరు కిరణ్ పాల్గొన్నారు.

సిసి రోడ్లు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి : కావలి రూరల్ మండలం అన్నగారిపాలెం పంచాయితీ పరిధిలోని వెంకటేశ్వ రపురం గ్రామంలో రూ.90లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లు, రూ.60లక్షల వ్యయంతో రెండు త్రీఫేస్ విద్యుత్ ట్రాన్ఫారంలును ఎంఎల్ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, ఆర్డీవో వంశీకృష్ణతో కలిసి, ప్రారంభించారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపిడిఒ సిహెచ్ శ్రీదేవి, కావలి రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, విద్యుత్ అధికారులు, పంచాయతీ అధికారులు, సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆత్మకూరు డిఎస్పి వేణుగోపాల్ అన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. నెల్లూరు జిల్లా ఎస్‌పి కష్ణకాంత్ ఆదేశాలతో ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్ ఆధ్వర్యంలో సంగం సిఐ వేమారెడ్డి, 6మంది ఎస్ఐలు సుమారు 50 మంది పోలీస్ సిబ్బందితో ఆత్మకూరు పట్టణంలోని ఎరుకలసాని నగర్‌లో కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐ వేమారెడ్డితో పాటు ఎస్ఐలు షేక్ జిలానీ, శ్రీనివాసులు రెడ్డి, సాయిప్రసాద్, ఎఎస్‌పేట ఎస్ఐ సైదులు, మర్లపాడు ఎస్ఐ శ్రీనివాసులు, సంగం ఎస్ఐ రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభా అవార్డు గ్రహీతకు సత్కారం

ప్రజాశక్తి-కావలి

కావలి పాతూరు శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో చదువుతున్న ఈమని దివిజ అనే విద్యార్థినికి ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాలలో 592/600 మార్కులు తెచ్చుకుని ప్రభుత్వ ప్రతిభా ఆవార్డ్ తెచ్చుకుంది. ఆమెకు నెల్లూరు కస్తూరిబా కళాక్షేత్రంలో అభినందన సభ జరిపి, రూ.20 వేల చెక్కును, గోల్డ్ మెడల్ ను బహూకరించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం దివిజ ను ఘనంగా సత్కరించారు. కళాశాల కరెస్పాండెంట్ శ్రీకర్ల వెంకయ్య పూలబొకే అందజేశారు. కళాశాల డైరెక్టర్లు ఎన్. మధు సూదన రావు, పి.వి.వి.ఎస్. ప్రసాద్, మట్టా కొండయ్య, శివరామిరెడ్డి, ప్రిన్సిపాల్ టీ.వి. లుకోధర్ లు విద్యార్థినిని అభినందించారు.

రావులకొల్లులో 'ఏరువాక పౌర్ణమి'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని రావులకొల్లు గ్రామంలో బుధవారం వ్యవసాయాధికారులు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారిణి పి.సత్యవాణి ఎద్దులతో పొలాన్ని దున్నడాన్ని ప్రారంభించి విత్తనాలు చల్లి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతు శ్రేయస్సు కోసం అన్ని విధాల రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ కేతా విజయభాస్కర్ రెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, ఎస్ పెంచలచౌదరి, రామిరెడ్డి మోహన్ రెడ్డి, ఏడీఏలు నర్సోజిరావు, శేషగిరిరావు, సి.మారుతిదేవి, వ్యవసాయ అధికారులు కిషోర్ బాబు, రజని, పి.శ్రీధర్ రెడ్డి, ఎరువుల డీలర్లు కె సంతోష్ రెడ్డి, వీరారెడ్డి, ప్రసాద్ రెడ్డి, రైతు సేవాకేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఇమామ్ సాహెబ్‌కు అంత్యక్రియలు

ప్రజాశక్తి బిట్రగుంట : బిట్రగుంట రైల్వేస్టేషన్‌లో మే 14వ తేదీ మతి స్థిమితం లేకుండా అనారోగ్యంతో పడి ఉన్న షేక్ ఇమాం సాహెబ్ (65)ను బిట్రగుంట చెంచులక్ష్మీపురం ఎస్‌కె రఫీ, ఎస్ కె షబ్బీర్ అను వ్యక్తులు ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణకేంద్రంలో చేర్పించారు. అనారోగ్యంతో ఉన్న ఇమామ్ సాహెబ్‌ను ఆదరణకేంద్రం డైరక్టర్ సింహాద్రి రావు భవానిలు చేరదీసి సపర్యలు చేసినా ఫలితం లేక అనారోగ్యంతో బుధవారం చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న రఫీ, షబ్బీర్‌లు మానవత్వం చాటుకొని ముస్లిం సాంప్రదాయంతో అంత్యక్రియలు చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కాంగ్రెసతీస్ నాయుడు, సూర మోహన్ రెడ్డి, ఉమర్, అక్బర్, ఖాదర్ భాషా, రియాజ్ లకు దన్యవాదాలు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-సీతారాంపురం : రోడ్డు ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సీతారాంపురం మండలంలో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వివరాల మేరకు.. సీతారామపురం చంద్రశేఖరపురంకు చెందిన బండారు సురేష్ (27) కూలి పనుల నిమిత్తం స్లాబ్ పని చేయడానికి అందరితో కలిసి బుధవారం పనికి వచ్చాడు. డిసిఎం వ్యానుకు మిల్లర్‌ను తగిలించుకొని ఉండుతున్న క్రమంలో మధ్యలో ఉన్న లింకును తొలగించే ప్రయత్నంలో డిసిఎం వ్యాన్ వెనక్కి వెనక్కి రావడంతో రెండింటి వాహనాల మధ్య సురేష్ నలిగిపోయాడని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వెంటనే 108 వాహనం ద్వారా ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. మృతుడికి ఇద్దరు పిల్లలు భార్య ఉన్నారు. రెండో కుమారుడు వయసు కేవలం మూడు నెలలు మాత్రమేనని ఈ ప్రమాదం వల్ల కుటుంబం రోడ్డును పడిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే సురేష్ చనిపోవడంతో వారి కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జెఎల్ఎం గ్రేడ్-2లకు అసిస్టెంట్ లైన్‌మెన్లుగా ప్రమోషం ఇవ్వాలి

ప్రజాశక్తి-నెల్లూరు: విద్యుత్‌శాఖలో 2019 అక్టోబరులో రాష్ట్రవ్యాప్తంగా మూడు డిస్కంల పరిధిలో 7329 మందిని జెఎల్ఎం-2 ఎనర్జీ అసిస్టెంట్లుగా ప్రభుత్వం నియామకం చేపట్టిందని, వారందరికీ అసిస్టెంట్ లైన్‌మెన్లుగా ప్రమోషన్లు కల్పించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఈ నెల 22వ తేదిన గుంటూరులోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో ఈ సమస్య సాధన కోసం రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి ప్రసాద్, యుఈఈయు జిల్లా అధ్యక్షులు కె.హజరత్తయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె జాకీర్ హుస్సేన్, రాష్ట్ర ఆఫీస్ బ్యారర్ జి.వి.శివయ్య, రాష్ట్ర కన్వీనర్ పి.పెంచలప్రసాద్, జిల్లా ఆఫీస్ బేరర్ ఎస్.విజయరామిరెడ్డి, జిల్లా కోశాధికారి ఏ.గిరిబాబు, జిల్లా ఆఫీసు బేరర్ జి.నాగయ్య, సునీల్, ప్రసన్నకుమార్, చైతన్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిని అభినందిస్తున్న జాయింట్ కలెక్టర్

విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్స్ అవార్డులకు మండలం నుంచి ఏడు గురు విద్యార్థులు ఎంపికయ్యారు. వారంతా శనివారం నెల్లూరులోని కస్తూరిబా గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమ ంలో జాయింట్ కలెక్టర్, డిప్యూటీ డిఇఒ తదితర జిల్లా అధికారుల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. 'పది'లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇచ్చే రూ.20,000 నగదు, ప్రశంసా పత్రాలను వారికి అందజేశారు.

అవార్డులు అందుకున్నది వీరే..

షైనింగ్ స్టార్స్ అవార్డు అందుకున్నవారిలో పోకూరు ఆక్స్ ఫర్డ్ స్కూల్‌కు చెందినవారు ఇద్దరు ఉన్నారు. సాయి సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌కు చెందిన మేకనబోయిన రక్షిత 593 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఇదే స్కూల్‌కు చెందిన గడ్డం రాహుల్ 578 మార్కులు సాధించి అవార్డు అందుకున్నారు. వీరిని కరస్పాండెంట్ తాటికొండ మాధవరావు అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

చుండి మోడల్ స్కూల్లో చదువుతున్న బోడా మల్లికార్జున 592 మార్కులు, వీరమోసు జయసంహిత 591 మార్కులు సాధించారు. జెడ్‌పి హైస్కూల్, వలేటివారిపాలెంలో చదువుతున్న గొర్రెపాటి లక్ష్మీశ్రీకి 592 మార్కులు వచ్చాయి. పోకూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో చదువుతున్న జడా మహల్య 578 మార్కులు, వలేటివా రిపాలెం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో చదువుతున్న పేరం మహిత 559 మార్కులు సాధించారు. వీరంతా అవార్డులు అందుకున్నారు.

మార్కెట్ పరిసరాలను శుభ్రంగా ఉంచండి

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్

నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఏసి సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ ప్రాంగణం నిరంతరం శుభ్రంగా ఉండేలా పర్యవేక్షించాలని కమిషనర్ వై.ఓ నందన్ నిర్వాహకులకు సూచించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ బుధవారం కూరగాయల మార్కెట్ ని సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్ ప్రాంగణంలో జరుగుతోన్న పారిశుధ్య నిర్వహణ పనులను తనిఖీ చేశారు. అన్నీ దుకాణాలలో చెత్తబుట్టలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మార్కెట్ పరిసర ప్రాంతాలలో డ్రెయిను కాలువల పూడికతీత, సిల్ట్ తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్‌లో పశువులు సంచరించకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా మార్కెట్ ప్రాంగణంలో ఈగలు, దోమల నివారణకు క్రమం తప్పకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కూరగాయల వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో వేయకుండా నిరంతరం పర్యవేక్షించాలని, నిర్దేశించిన చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించాలని మార్కెట్ నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం గుండ్లపాలెం ఎల్డీసీసీ (లే అవుట్ డెవలప్మెంట్ కంప్లేషన్ సర్టిఫికెట్) లే అవుట్ ను కమిషనర్ సందర్శించారు. లేఅవుట్ లోని మౌలిక వసతులైన రోడ్లు, డ్రెయిను కాలువలు, విద్యుత్ సౌకర్యం, వీధి దీపాలు తదితర సౌకర్యాలను తనిఖీ చేశారు. ఇస్కాన్ సిటీ ఎక్స్టెన్షన్ ఏరియా ప్రాంతంలోని అనధికార

మార్కెట్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

లేఅవుట్ ని గుర్తించి, నోటీసులు జారీ చేయాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏసీ సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ కమిటీ సెక్రటరీ, నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

పనులను నెలాఖరుకు పూర్తి చేయండి

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్

నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో జరుగుతోన్న డ్రెయిను కాలువల పూడికతీత పనులతో పాటు పూర్తిస్థాయిలో సిల్ట్ తొలగించే పనులను ఈనెల చివరి నాటికి పూర్తి చేయాలని కమిషనర్ వై.ఓ నందన్ శానిటేషన్ విభాగం అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.నెల్లూరు నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. డ్రెయిను కాలువల్లో జరుగుతోన్న డీసిల్టేషన్ పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని తెలిపారు. వ్యాపార, వాణిజ్యాలకు సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ ల రెన్యువల్ ప్రక్రియను

మాట్లాడుతున్న కమిషనర్

ప్రణాళికబద్ధంగా చేపట్టాలని, అన్ని డివిజన్లలో నాట్ ట్రేస్డ్, డబల్ ఎంట్రీ, పర్మినెంట్లీ క్లోజ్డ్ ట్రేడ్లను గుర్తించి శానిటేషన్ కార్యదర్శి డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశించారు. కార్మికుల హాజరును సంబంధిత శానిటేషన్ అధికారులు, వార్డు సచివాలయం శానిటేషన్ కార్యదర్శి, మేస్త్రీలు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. కార్మికుల మస్టర్ హాజరును పబ్లిక్ హెల్త్ విభాగం అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేసి పరిశీలించాలని, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై చర్యలు తీసుకో వాలని సూచించారు. వారంలో కనీసం ఐదు రోజులు తప్పనిసరిగా ఫాగింగ్ ప్రక్రియను, దోమల నివారణ పిచికారి మందులను స్ప్రేయింగ్ చేయించాలని ఆదేశించారు. సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, మలేరియా విభాగం అధికారి జిజియా బాయి, సూపరింటెం డెంట్ సులోచన, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రై కార్గో నిర్వహణలో కృష్ణపట్నం పోర్ట్ రికార్డు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

అదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ 5.74 మిలియన్ మెట్రిక్ టన్నుల (ఎంఎంటి) డ్రై కార్గోని (పొడి సరుకు) రవాణా నిర్వహించి సరికొత్త రికార్డును నెలకొల్పింది. ఇది ఓ డరేవు చరిత్రలో అత్యధిక నెలవారీ డ్రై కార్గో వాల్యూమ్. ఎకెపిఎల్ తన అత్యధిక ఒకే రోజు 55,958 మెట్రిక్ టన్నుల రోడ్డు రవాణాను బుధవారం సాధించింది. ఇది కార్గో తరలింపు, లాజిస్టిక్స్ సామర్థ్యంలో ఒక మైలురాయి. చక్కటి మౌలిక సదుపాయాలు, సరకు రవాణా వ్యవస్థ. సమర్థవంతమైన కార్యాచరణ వలన ఇది సాధ్యమైంది. ఈ నౌకాశ్రయం మరిన్ని రికార్డుల ను నెలకొల్పి తన వినియోగదారులకు పరిశ్రమ ఉత్తమ సేవలను అందించేందుకు కృషిచేస్తుంది. ఈ సందర్భంగా అదాని కృష్ణపట్నం పోర్ట్ యాజమాన్యం "ఈ రికార్డు సాధించడంలో కీలక పాత్ర పోషించిన నాయకత్వ బృందానికి, వారి నిరంతర మార్గదర్శకత్వం, మద్దతుకు యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ మైలురాయిని చేరుకోవడానికి తమకు సహాయపడిన తమ టీం సభ్యులు, అసోసియేట్ విభాగాలందరి అవిశ్రాంత ప్రయత్నాలు మరియు అంకితభావం, ఈ విజయాలు వాణిజ్యానికి ప్రధాన ద్వారంగా, భారతదేశ ఆర్థిక వృద్ధికి కీలక పాత్ర పోషించాలన్న నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాయని పేర్కొన్నారు.

యోగాంధ్ర పోటీలకు ఆరుగురు ఎంపిక

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్

శారీరక, మానసిక ఆరోగ్యాలను పెంపొందించేందుకు రూపొందించిన యోగాంధ్ర కార్యక్రమంలో నెల్లూరు జిల్లా స్థాయి తొలివిడతలో ఆరుగురిని విజేతలుగా ఎంపిక చేశామని,త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నామని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ తెలిపారు. వార్డు , గ్రామ , మండల స్థాయి విజేతలకు కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో జిల్లాస్థాయి పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ నందన్ పాల్గొని వివిధ విభాగాలలో జరుగుతున్న యోగా పోటీలను పర్యవేక్షించారు.తొలి రోజు

యోగా చేస్తున్న దృశ్యం

పోటీలలో 160 మంది పాల్గొన్నారు. ఏడుగురు న్యాయ నిర్ణేతల సమక్షంలో అన్ని విభాగాల నుంచి ఆరుగురును విజేతలుగా ప్రకటించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. రెండవరోజు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు, మూడవ రోజు సాంస్కృతిక పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, డి.ఎస్.డి.ఓ యతిరాజు, యోగా పోటీల న్యాయ నిర్ణేతలు, శిక్షకులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి-నెల్లూరు: హక్కుల దినోత్సవం సందర్భంగాలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపిడబ్ల్యూజెఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్టింగ్ జర్నలిస్టులు అసోసియేషన్ (ఏపిబిజెఎఫ్) ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు ను కలసిన జర్నలిస్టులు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశాయి. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్‌ఒను కలిసిన జర్నలిస్టుల యూనియన్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ప్రభుత్వం కేటాయింపు చేయాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వానికి, ప్రజలకు వారధిలాగా పనిచేస్తున్న జర్నలిస్టులకు వృద్ధాప్యంలో జీవనం సాగించేందుకు ప్రభుత్వం పెన్షన్ అందజేసి ఆదుకోవాలని, అక్రిడిటెషన్ కమిటీల్లో మీడియా కమిటీ ప్రతినిధులకు ప్రాతినిధ్యం కల్పించాలని, జర్నలిస్టు కమిటీలు జిల్లాల వారీగా ఏర్పాటు చేయాలని, మీడియా అకాడమీ బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కోలగట్ల సుధాకర్, నగర కార్యదర్శి భువనేశ్వర్, మేడా శ్రీధర్ రెడ్డి, ఎం. విజయ కుమార్ రెడ్డి, మల్లికార్జున రావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

29న భ.ని.కా సంఘం నగర మహాసభ

ప్రజాశక్తి-నెల్లూరు: ఈ నెల 29వ తేదీన భవన నిర్మాణ కార్మిక సంఘం నగర మహాసభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు ఎ.పెంచలయ్య, ఆర్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని 50,52 డివిజన్లకు సంబంధించిన భవన నిర్మాణ కార్మికులు, రంగనాయకుల పేట ఏరియా లోని భవన నిర్మాణ కార్మికులతో 32 మందితో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా కే రమేష్ బాబు, వి జగదీష్, కొండమీద రమేష్, ఎన్ ఆంజనేయులు, ఎం కోటేశ్వరరావు వీరందరినీ ఆఫీస్ బేరర్స్‌గా తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం జూలై 9వ తేదిన దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెలో భవన నిర్మాణ రంగం పరిధిలో ఉన్న పలు రంగాలకు చెందిన కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో పాఠం బాలరాజు, ఎస్‌డి అమానుల్లా, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ సంచాలకులుగా అనిత

ప్రజాశక్తి-కోవూరు: కోవూరు సహాయ వ్యవసాయ సంచాలకులుగా సూళ్లూరుపేట. నుంచి బదిలీ అయి వచ్చిన అనిత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏడీగా పనిచేస్తున్న సుజాత నెల్లూరుకు బదిలీ కావడం విధితమే. ఈ నేపథ్యంలో మండల వ్యవసాయాధి కారిణి ఇందిరావతి, ఏవో శైలజకుమారి, కార్యాలయ ఉద్యోగులు అనితను స్వాగతించి అభినందించారు.

అంగన్‌వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు: ఐసీడీఎసప్రాజెక్టు పరిధిలోని ఇనమడుగు మిక్స్డ్ కాలనీలో బుధవారం మన అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ ప్రమీల మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు కావాల్సిన ఆటపాటలతో కూడిన విద్యను అందించడమే కాకుండా. బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని, దీనిని దృష్టిలో పెట్టుకుని తల్లులు తమ చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపాలన్నారు. కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి లలితా, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, తల్లులు ఉన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి..

ప్రజాశక్తి - లింగసముద్రం

తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు కోరారు. బుధవారం ఆయన ఉపాధ్యాయులతో కలిసి క్యాంపెయిన్ చేశారు. రామకష్ణాపురం, బలిజపాలెం మరికొన్ని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడారు. జిల్లా పరిషత్ హైస్కూల్లో ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు ఉందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యా యులు కే.ప్రభాకర్, అశోక్, సిబ్బంది ఉన్నారు.

ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు

'టిఆర్ఆర్'లో అడ్మిషన్లు..

ప్రజాశక్తి-కందుకూరు : గత ఐదు దశాబ్దాలుగా ఉన్నత విద్యకు నిలయమైన,ప్రతిష్టాత్మకమైన సంస్థ టి ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఈ కళాశాలలో మొదటి సంవత్సరానికి వివిధ గూపులలో ప్రవేశాలు జరుగుతున్నాయని కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కళాశాలలో విశాలమైన క్రీడా ప్రాంగణం, అధునాతనమైన సైన్స్ ల్యాబ్స్, డిజిటల్ క్లాస్ రూమ్స్, గ్రంథాలయము వంటి సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నాగూర్‌వలి, ప్రిన్సిపాల్

యువత అభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి-నెల్లూరు

ఆహార శుద్ధి పరిశ్రమలో ఉన్నటువంటి అపార అవకాశాలను అందిపుచ్చుకుని గ్రామీణ యువత ఆర్థికంగా వృద్ధి చెందాలని జిల్లా ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి శ్రీనివాసులు అన్నారు.బుధవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో డి ఆర్ డిఎ , మెప్మా క్షేత్రస్థాయి సిబ్బందికి ఆహార శుద్ధి కార్యకలాపాలపై సాంకేతిక శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ రెడీ టు ఈట్, రెడీ టు కుక్ విధానంలో ఆహార ఉత్పత్తులకు ఆదరణ పెరుగు తున్న దష్ట్యా, ఆహార శుద్ధి రంగంలో ఉన్నటువంటి అపార అవ కాశాలను వినియో గించుకోవాలన్నారు.

NALANDA CBSE SCHOOL
AFFILIATED TO CBSE - 130749 NEW DELHI
GAYATHRI NAGAR, KAVALI, NELLORE DISTRICT, ANDHRA PRADESH
CONTACT : 9121024992, 9440276478
కావలి టౌన్‌లో CBSE గుర్తింపు పొందిన ఒకే ఒక్క స్కూల్ నలంద.
1 TOWN T. PRANEETH 593/600
K.KETHANGURU MANOJ 590/600
2025-2026 అడ్మిషన్లు జరుగుచున్నవి.
నలంద గ్రూప్ ఛైర్మన్
సంప్రదించండి 9121024992

2024-25 SSC లో శ్రీ నేతాజీ విద్యార్థుల విజయకేతనం
594 ఎం.నవీన్ స్వరూప్
591 కె.వినయ్ కుమార్
591 టి.భావేష్వర్ధన్
590 అపైన సాధించిన వారు: 03
580 అపైన సాధించిన వారు: 17
570 అపైన సాధించిన వారు: 26
570 అపైన సాధించిన వారు: 40
500 అపైన సాధించిన వారు: 93
నవోదయ & సైనిక్ స్కూల్
ప్లే క్లాస్ నుండి 10వ తరగతి
6 నుండి 10వ తరగతి వరకు IIT & NEET అడ్మిషన్స్ జరుగుచున్నవి
LEAD ప్రోగ్రామ్
CBSE Curriculum
హాస్టల్ వసతి కలదు
వ్యాన్ సౌకర్యం కలదు
శ్రీ నేతాజీ MSR పైలట్ హైస్కూల్ & రెసిడెన్షియల్ స్కూల్
శ్రీనివాస అగ్రహారం, నెల్లూరు-1
సెల్: 9000584488, 8500552203, 9494636316, 9441434138

SESHU E.M. HIGH SCHOOL
(Recognised by the Govt. of A.P)
Bujabuja Nellore. Cell: 94403 51682
PLAY CLASS TO X CLASS
2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో
శేషు ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రభంజనం
550 పైగా మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య - 4
M.GNANA TERISSA 576/600
G.SOMYA DIYANSHI 573/600
N. SANTHOSH KUMAR 567/600
G. SANDHYA SRI 561/600
వ్యాన్, ఆయా సౌకర్యం కలదు.
కరస్పాండెంట్ వి.శేషు, బి.ఎస్‌సి., బి.ఎడ్.,

అంకితభావం నైతికత విశ్వసనీయత
సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం స్కూల్
(ఆం.ప్ర. ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థ)
దుత్తలూరు
పరీక్ష రాసిన విద్యార్థులు-32 పాసైన విద్యార్థులు - 29
పరీక్షరాసిన 32 మందిలో 15 మందికి 500 లకు పైగా మార్కులు
నైతిక విలువలతో కూడిన విద్య నందించుటలో మేమెప్పుడూ ముందుంటాం..
2024-25 SSC పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన మా విద్యార్థులందరికీ శుభాభినందనలు..
పాఠశాల పున: ప్రారంభం తేది: 12.06.2025
590 585 576 576 570 565 559 546 543 540 535 526
కె.ఉదయశంకర్ రెడ్డి కరస్పాండెంట్
సెల్: 86390 96944 81426 60770

ఉత్తమ శిక్షణ! అత్యుత్తమ బోధన !! అద్భుత ఫలితాలు !!!
విశ్వశాంతి (E.M) హైస్కూల్
వెంకటరావుసగర్, కావలి, నెల్లూరు జిల్లా
సెల్: 9440450119
ఆం.ప్ర. ప్రభుత్వంచే గుర్తింపు పొందిన విద్యాసంస్థ
2024-25 ఎస్ఎస్‌సి పరీక్షా ఫలితాలలో విజయఢంకా మ్రోగించిన మా విద్యార్థులు
V.Bhargavi H.T.No.2518121560 586/600
N.Vengal Rao H.T.No.2518122089 577/600
CH.Hasmitha H.T.No.2518121749 574/600
అడ్మిషన్లు జరుగుచున్నవి.
కరస్పాండెంట్ దేవినేని వెంకట రమణయ్య, M.A., B.Sc., B.Ed.,
సెల్: 94404 50119

V.A.S ENGLISH MEDIUM HIGH SCHOOL
(ఆం.ప్ర. ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థ)
Gayathri Nagar, Kavali - 524201, SPSR Nellore Dist.
2024-25 SSC పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన మా విద్యార్థులందరికీ శుభాభినందనలు..
589 Y.M.L.Pranavi 2518123446
585 A.Akshitha 2518122771
ప్రతి గ్రామంలో మా మేనేజ్‌మెంట్ వారి ఆధ్వర్యంలో ట్యూషన్ సౌకర్యం కలదు.
మా బ్రాంచీలు
ABHYASA E.M. School Vayunandana Press Road, Kavali
PRATHIBA BALAVIDYALAYAM E.M. School
SAI E.M. School Chevuru, gudluru Md.,
బోడిపూడి కొండపనాయుడు (చిన్నా) కరస్పాండెంట్
సెల్: 9885243890 9700210524

SRI NETAAJI VIKAS SCHOOL & COLLEGE - VINJAMUR
(Recognised by The Govt.of A.P.)
Cell: 9440403069, 9441767125, 9100555818
2025- SSC పబ్లిక్ పరీక్షా ఫలితాలలో నేతాజీ విద్యార్థుల ప్రభంజనం
ప్రతి విద్యార్థి భుజం తడుతూ, అధ్యాపకుల నిరంతర పర్యవేక్షణలో అద్భుత ఫలితాలు సాధించిన మా శ్రీ నేతాజీ వికాస్ విద్యార్థులు
590/600 S.Niharika
581/600 M.Venkata Krishna Teja
581/600 S.Rohith Babu
2025 సీనియర్ ఇంటర్ ఫలితాలలో నేతాజీ విద్యార్థుల ప్రభంజనం
MPC 985/1000 P.Bhavya Sri
MPC 985/1000 Ch.Jaswanth
MPC 984/1000 K.Manoj Kumar
Bi.P.C. 984/1000 Sk. MD. Asif

ESTD : 2001
MEDHA E.M.HIGH SCHOOL
THE BEST EDUCATION
(Recognised by the Govt. of A.P.)
J.R.PETA, ATMAKUR, SPSR NELLORE DIST.
Cell : 9493910703
POWERED BY LEAD
25 YEARS
March 2025 10 th results
573/600 P.L. Sahithi
571/600 Sk.Suhana
567/600 Sk. Rida Fatima
564/600 D.Moksharam
551/600 Sk. Idrils
545/600 Sk.Kalesha
511/600 L.Mahima
511/600 Sk.Suhana
501/600 Sd.Lalashik
MEDHA : The Successful Journey Continues